పరిష్కార వారధిగా...



- రేపు తిరుపతిలో జనస్వరం వినిపించనున్న ఆంధ్రజ్యోతి
- హాజరు కానున్న ఎమ్మెల్యే ఆరణి, కమిషనరు మౌర్య, కార్పొరేటర్ అన్నా అనిత

తిరుపతి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గత 22 ఏళ్ళ నుంచీ అక్షరమే ఆయుధంగా అటు ప్రజల సమస్యలను ఎత్తి చూపడంతో పాటు ఇటు అక్రమార్కులపై పోరు సాగిస్తున్న ఆంధ్రజ్యోతి తాజాగా తన అక్షయ తూణీరం నుంచీ మరో సరికొత్త అస్త్రం సంధిస్తోంది. 'అక్షరం అండగా... పరిష్కారమే అజెండాగా' నినాదంతో జనం ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తేవడంతో పాటు వాటి పరిష్కారానికి కూడా తన వంతు ప్రయత్నం చేయనుంది. సమస్యలు చుట్టుముట్టిన ప్రాంతాలలో సభలు నిర్వహించి జనవాణి వినిపించడం, దాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి యత్నించడమే ఈ కార్యక్రమ ఉద్దేశం. అందులో భాగంగా జిల్లాలో తొలిసభ ఈనెల 28న మంగళవారం తిరుపతిలో చేపడుతోంది. నగరంలోని అతిపెద్ద మురికివాడగా కార్పొరేషన్ గుర్తించిన జీవకోన ప్రాంతంలో నిర్వహించే ఈ సభలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కార్పొరేటర్ అన్నా అనిత, కమిషనరు మౌర్యతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు హాజరు కానున్నారు. కార్పొరేషన్ పరిధిలోని జీవకోన 45, 46, 47, 48, 49 డివిజన్ల పరిధిలో విస్తరించి వుంది. 12 వేలకు పైబడిన ఇళ్ళు, 50 వేలకు పైగా జనాభా కలిగిన ఈ ప్రాంతంలో తాగునీటి కొరత, పాడైన మురికినీటి కాలువలు, రోడ్లతో జనం ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యలపై ఆంధ్రజ్యోతి ప్రధానంగా దృష్టి సారిస్తోంది. జీవకోనలో సభ నిర్వహించి దానికి ప్రజాప్రతినిధులు, మున్సిపల్ ఉన్నతాధికారులను, స్థానిక ప్రజలను ఆహ్వానిస్తోంది. స్థానికులు తమ సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లే వారధిగా ఆంధ్రజ్యోతి నిలవనుంది. ప్రజల పక్షాన నిలిచి వారి సమస్యలు పరిష్కారమయ్యేలా ప్రయత్నించనుంది. మౌళిక సదుపాయాల పరంగా సమస్యలు ఎదుర్కొంటున్న ఆ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రజ్యోతి పిలుపునిస్తోంది.



గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్, పక్కన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు





సరికొత్త ప్రణాళికతో సమగ్రాభివృద్ధి

- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ వెంకటేశ్వర్



తిరుపతి, జనవరి26(ఆంధ్రజ్యోతి): కొత్త ప్రభుత్వంలో జిల్లా సమగ్రాభివృద్ధి జరుగుతోందని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. తిరుపతిలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఆదివారం జరిగిన గణతంత్ర దిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్.. జిల్లాలో జరుగుతున్న, జరగబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగించారు. 'సీఎం చంద్రబాబు నాయుడు ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యమిస్తూ ఈ-పంట యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చాం. ఈఏడాదిలో 21 సీహెచ్‌సీ గ్రూపులకు కిసాన్ డ్రోన్లను సరఫరా చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశాం. ఈఏడాది రూ8,232కోట్ల వ్యవసాయ రుణాలను 52,365 మంది రైతులకు పంపిణీ చేశాం. జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి పరిచే లక్ష్యంగా పెట్టుకున్నాం. సుమారు 4వేల ఎకరాలకు బిందు సేద్యపరికరాలు అమర్చుటకు అనుమతులు మంజూరు చేశాం. పట్టుపరిశ్రమకు చేయూతనిచ్చేందుకు 51 మంది రైతులకు రూ40లక్షల సబ్సిడీని వారి ఖాతాల్లో వేశాం. అరణియార్ రిజర్వాయర్‌లో చేపలవేట కోసం 500 మంది మత్స్యకారులకు 300 మందికి లైసెన్సులిచ్చాం. 1603 మత్స్యకారులకు వృద్ధాప్య పింఛన్లు, మరపడవలకు లీటరు డీజిల్‌పై రూ.9 రాయితీ అందించాం. పులికాట్‌పై ఆధారపడిన 17 గ్రామాల్లోని 20 వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ధిచేకూర్చాం. తూపిలిపాళెం తీరప్రాంత అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరయ్యాయి. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా రూ.25లక్షల విలువైన వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తోంది. పాఠశాల నుంచి ఇంటర్ విద్యార్థుల వరకు డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద రాగిజావతో కూడిన ఆహారాన్ని ప్రభుత్వం అందజేస్తోంది. మనబడి-మన భవిష్యత్తు పథకం కింద అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం. జిల్లాకు చెందిన ఉపాధ్యాయుడు సురేష్ రాష్ట్రపతి అవార్డు అందుకోవడం గర్వకారణం. పీఎంఏవై గృహనిర్మాణ పథకం ద్వారా 80వేల ఇళ్లు మంజూరైతే 26వేలు పూర్తి కాగా, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. సొంతస్థలంలేని నిరుపేదలకు గ్రామీణప్రాంతంలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు చొప్పున ఇంటి స్థలం ఇచ్చేందుకు ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత కింద ప్రతినెలా 2,63,995 మంది లబ్ధిదారులకు రూ.1,019 కోట్ల పింఛన్లను పంపిణీ చేస్తున్నాం. మెప్మాద్వారా సుమారు 4వేల సంఘాలకు రూ576కోట్లు బ్యాంకు లింకేజ్ ద్వారా రుణాలను అందజేశాం. జిల్లాలో 5712 మంది చేనేత కార్మికులకు రూ4వేల చొప్పున పెన్షన్లు అందజేస్తున్నాం. ముద్ర యోజన కింద రుణాల మంజూరుకు చర్యలు చేపట్టాం. ఈఏడాది 41 బాల్యవివాహాలను అడ్డుకున్నాం. 64 పోక్సో కేసులు నమోదుచేయించాం. ధరలను అదుపులో ఉంచేందుకు 127 రైతుబజార్ల ద్వారా నిత్యావసర సరుకులను అందుబాటులోకి తీసుకొచ్చాం. దీపం-2 పథకాన్ని అమలుచేస్తున్నాం. తూర్పు ప్రాంతాలలోని తాగునీటి సౌకర్యం కల్పించేందుకు, తిరుమలలో భక్తుల అవసరాలను తీర్చడానికి రూ552.22 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. జలజీవన్ మిషన్ కింద 3లక్షలకుపైగా కుటుంబాలకు తాగునీటి కొళాయిలు ఏర్పాటుచేశాం. అమృత్ సరోవర్ పథకం కింద 84 చెరువుల అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. త్వరలో మరో 200 చెరువుల పనులు చేపట్టనున్నాం.

పారిశ్రామికం.. పర్యాటకంపై దృష్టి

జిల్లాలో ఆరు జాతీయ రహదారుల పనులు పురోగతిలో ఉన్నాయి. మరో ఏడాదిలో అన్నీ అందుబాటులోకి వస్తే జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందనుంది. ఇప్పటివరకు 129 భారీ పరిశ్రమలు, రూ36వేల కోట్ల పెట్టుబడితో 72వేల మందికి ఉపాధి పొందారు. 2024-25లో 81 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సుమారు 194 ఎకరాలు కేటాయించాం. తద్వారా రూ3వేల కోట్ల పెట్టుబడులతో 3వేల మందికి ఉపాధి లభించనుంది. స్పిరుచ్యువల్, బీచ్, లీజర్ టూరిజంతో పాటు మైస్ టూరిజం అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. తూపిలిపాళెం బీచ్ రిసార్ట్స్, వాటర్ స్పోర్ట్స్‌కు 20ఎకరాల భూసేకరణ చేశాం. తలకోన, కైలాసకోన, మూలకోన, చంద్రగిరికోట తదితర ప్రాంతాలను గుర్తించి కారవాన్ టూరిజం ప్రమోషన్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. కల్యాణిడ్యాం వద్ద 3 ఎకరాల భూమిని గుర్తించి పర్యాటకంగా అభివృద్ధి చేయనున్నాం. ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. అన్న క్యాంటీన్లు పునఃప్రారంభం కావడంతో పేదలు కడుపునిండా అన్నంతింటున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 900 మందికి ఉద్యోగావకాశాలు లభించాయి' అని కలెక్టర్ వెంకటేశ్వర్ వివరించారు. ఈ వేడుకల్లో తిరుపతి, చంద్రగిరి, నగరి,సత్యవేడు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, గాలి భానుప్రకాశ్, కోనేటి ఆదిమూలం, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జేసీ శుభం బన్సల్, కమిషనర్ మౌర్య, సబ్ కలెక్టర్ రాఘవేంద్రమీనా, డీఆర్వో నరసింహులు, ఆర్డీవోలు రామ్మోహన్, భానుప్రకాష్‌రెడ్డి, అదనపు ఎస్పీలు వెంకట్రావు, రవి మనోహరాచారి, శ్రీనివాసరావు, పలువురు జిల్లా అధికారులు జిల్లా ప్రజలు, పాఠశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

ఎగిరిన మువ్వన్నెల జెండా

తిరుపతి(కలెక్టరేట్), జనవరి 26(ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని పోలీసు పరేడ్ మైదానంలో ఆదివారం ఉదయం కలెక్టర్ వెంకటేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఓపెన్ టాప్ జీపులో ఎస్పీ హర్షవర్ధన్‌రాజుతో కలిసి గౌరవవందనం స్వీకరించారు. వివిధ శాఖల శకటాలను ప్రదర్శించారు. వీటిలో డీఆర్‌డీఏకి ప్రథమ, డ్వామా, మున్సిపల్ కార్పొరేషన్‌కు ద్వితీయ, వ్యవసాయశాఖ శకటానికి తృతీయ, పోలీసు శాఖకు స్పెషల్ బహుమతి లభించింది. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన అధికారులు, ఉద్యోగులు, పోలీసులు.. 479 మందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌ను విజయవంతంచేయడంలో కీలకపాత్ర వహించిన అధికారులకూ ప్రశంసా పత్రాలను ఇచ్చారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లు అలరించాయి. కాగా, గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా అంతటా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు.







గౌరవ వందనం స్వీకరిస్తున్న షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్

షార్‌లో గణతంత్ర వేడుకలు

సూళ్లూరుపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): శ్రీహరికోటలోని భారత అంతరిక్ష కేంద్రం సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్‌లో ఆదివారం 76వ గణతంత్ర దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతరిక్ష కేంద్రీయ పాఠశాల మైదానంలో జరిగిన ఈ వేడుకల్లో షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేశారు. మార్చ్ ఫాస్ట్‌లో సీఐఎస్ఎఫ్ దళాలు, ఎన్‌సీసీ విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పలువురు అధికారులకు ఆయన అవార్డులను అందజేశారు. శత్రువుల మన పై దాడులకు పాల్పడినప్పుడు ఎలా ఎదుర్కోవాలనేది సీఐఎస్ఎఫ్ బలగాలు చేపట్టిన విన్యాసాలు, డాగ్ స్క్వాడ్ ప్రదర్శనలు ఆకట్టుకొన్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో షార్ కంట్రోలర్ శ్రీనివాసులరెడ్డి, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ సంజిత్ కుమార్, షార్ ఎంఎస్‌ఏ డిప్యూటీ డైరెక్టర్ గోపికృష్ణ, షార్ అధికారులు ఉన్నారు.





మరి.. ఫిర్యాదు చేసిందెవరు?

- పుత్తూరు పోలీసులపై టీడీపీ నేతల పేరిట లేఖ
- విచారణకు ఆదేశించిన ఎస్పీ
- తాము ఫిర్యాదు చేయలేదంటున్న నాయకులు

పుత్తూరు అర్బన్, జనవరి26(ఆంధ్రజ్యోతి): పుత్తూరు పోలీసులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారంటూ టీడీపీ నేతల పేరిట ఎస్పీకి ఫిర్యాదు అందింది. విచారణకు వెళ్లిన ఎస్బీ సిబ్బంది సదరు నేతలు తాము ఫిర్యాదు చేయలేదని చెబుతున్నారు. మరి ఫిర్యాదు చేసిందెవరనే కోణంలో ఆరా తీస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. పుత్తూరు పోలీసులపై టీడీపీకి చెందిన కొందరు నేతలు, మున్సిపల్ ప్రజాప్రతినిధి ఎస్పీకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మద్యం షాపు నుంచి నెలకు రూ.25 వేలు డిమాండ్ చేస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. పర్మిట్ రూమ్‌లు, బెల్టు షాపులు కొనసాగుతున్నాయని తెలిపారు. బియ్యం అక్రమ రవాణాలో చేతివాటం చూపారని ఆరోపించారు. గతేడాది నవంబరులో నగరికి చెందిన బియ్యం స్మగ్లర్‌పై పెట్టిన కేసులో పురోగతి లేకపోవడమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులో పేర్కొన్న నాయకులను విచారించి వాస్తవాలను తెలియజేయాలని స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు ఎస్పీ ఆదేశించినట్లు తెలిసింది. స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది సదరు నేతల వద్దకు వెళ్లి విచారించగా, తాము ఫిర్యాదు చేయలేదని, తమ పేరిట ఎవరైనా చేసుండొచ్చని చెప్పారట. మద్యం లైసెన్సుదారులను విచారించినా సమాధానం రాలేదు. మరి.. ఎస్పీకి ఫిర్యాదు చేసిందెవరని ఆరా తీసే పనిలో పడ్డారు. ఒకవేళ... ఫిర్యాదు చేసిన నేతలు.. ఆ విషయం చెప్పడానికి వెనకాడుతున్నారా అన్న ప్రచారమూ ఉంది.

31న టీటీడీ బోర్డు సమావేశం

తిరుమల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం ఈనెల 31న జరుగనుంది. తిరుమల అన్నమయ్య భవనంలో చైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో రథసప్తమి ఏర్పాట్లపై చర్చించనున్నారు. వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ సమయంలో జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో రథసప్తమి వేడుకలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించనున్నారు. ప్రత్యేక, వీఐపీ బ్రేక్ దర్శనాల రద్దుతో పాటు మరికొన్ని అంశాలపైనా చర్చించనున్నారు.

చంద్రగిరి

మామిడిమానుగెడ్డలో రాకేష్ చౌదరికి ఘన నివాళి




రాకేష్ చౌదరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని, సుబ్రమణ్యంనాయుడు - టీడీపీ నేత కొల్లూరి ఇందుశేఖర్, ఆర్సీ మునికృష్ణ

చంద్రగిరి, జనవరి 26(ఆంధ్రజ్యోతి): క ందులవారిపల్లె పంచాయతీ ఉపసర్పంచ్ రాకేష్‌చౌదరి చిత్రపటానికి శనివారం ఎమ్మెల్యే పులివర్తి నానితో పాటు శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, టీడీపీ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవల ఏనుగుల దాడిలో మృతి చెందిన రాకేష్‌చౌదరి కర్మక్రియలు ఆదివారం మామిడిమానుగెడ్డలో నిర్వహించారు. నివాళులర్పించిన వారిలో టీడీపీ సీనియర్ నేత కొల్లూరి ఇందుశేఖర్, తిరుపతి కార్పొరేషన్ కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణలు ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే జక్కులవారిపల్లెకు చెందిన టీడీపీ నాయకుడు రమేష్ తండ్రి తంగవేలు శెట్టి కర్మక్రియలకు హాజరై నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో మండల టీడీపీ అధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిశోధనల్లో విద్యార్థులు భాగస్వాములవ్వాలి



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న రవినాయుడు

చంద్రగిరి, జనవరి 26(ఆంధ్రజ్యోతి): పరిశోధనల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. తొండవాడలోని బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్‌నేషనల్ స్కూల్ సారథ్యంలో మైండ్‌ట్రానిక్స్ తయారీ సంస్థను ఆదివారం ఆయన సందర్శించారు. విద్యార్థుల కోసం తయారు చేస్తున్న (డీఐవై కిట్స్) డూ ఇట్ యువర్ సెల్ఫ్ బొమ్మలను ఆయన పరిశీలించారు. ముందుగా కంపెనీ లక్ష్యాలు, డీఐవై కిట్స్ వల్ల విద్యార్థులకు చేకూరే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. రవినాయుడు మాట్లాడుతూ సైన్సు విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా వారిలో సృజనాత్మకత, సాంకేతికత పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు మైండ్‌ట్రానిక్స్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో మైండ్‌ట్రానిక్స్ డైరెక్టర్ డాక్టర్ .ఎమ్ఎస్ఏ శ్రీవత్సవ, ప్రొడక్ట్ హెడ్ హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ



పాకాల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్లాటినమ్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కెఎన్ తులసీరామన్ ఆదివారం నిరాశ్రయులకు 50 దుప్పట్లు పంపిణీ చేశారు. రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, రోడ్డుప్రక్కన వున్న పేదలు చలికి ఇబ్బందిపడకుండా దుప్పట్లు అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు జయరామనాయుడు, బెల్లం ప్రభాకర్ నాయుడు, ఆంజినేయులు, నారాయణరావ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రావిళ్లవారిపల్లిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న పులివర్తి నాని

రామచంద్రాపురం, జనవరి 26(ఆంధ్రజ్యోతి): రావిళ్లవారిపల్లెలో రూ.9లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదివారం ఆవిష్కరించారు. ఈ విగ్రహాన్ని గ్రామానికి చెందిన రామకృష్ణనాయుడు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు చిట్టిబాబు, శ్రీకాంత్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచ నలుమూలలా చాటిన మహనీయుడు ఎన్టీఆర్ అని శ్లాఘించారు. సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదలపాలిట పెన్నిధిగా నిలిచారన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి, జిల్లా నాయకులు కేశవులునాయుడు, చిన్నబాబు, జనార్దన్‌చౌదరి, నరసింహారెడ్డి, రావిళ్ల గిరినాయుడు పాల్గొన్నారు. కుప్పంబాదూరుకు చెందిన డ్వాక్రా సభ్యురాలు వాణికి ఉన్నతి పథకం కింద ఆటోను ఎమ్మెల్యే అందజేశారు.

ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి కృషి: ఎంపీ దగ్గుమళ్ల



ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావుకు ఖురాన్ అందజేస్తున్న మైనారిటీ నాయకులు

తిరుచానూరు..తిరుపతి రూరల్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): ముస్లిం మైనారిటీల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. తనపల్లిలో మండీ ముసల్లా మసీదు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థలదాతలు పాలగిరి బావాజీ, పాలగిరి హుస్సేన్‌లను ఎంపీ అభినందించారు. ఎంపీ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం నాడు మసీదు ప్రారంభోత్సవానికి ఆహ్వానించడం ఆనందంగా ఉందన్నారు. మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ కరమళ్ళ వల్లి, చంద్రగిరి మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ షేక్ మస్తాన్, ముస్లిం మైనారిటీ సోదరులు, కలిముల్లా, ,దామలచెరువు షఫి పాల్గొన్నారు. మసీదును చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ప్రారంభించారు.

చరిత్రకు దర్పణం పట్టిన నాణేల ప్రదర్శన



తిరుపతి (విశ్వవిద్యాలయాలు) జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పురాతన నాణేలు, వస్తువులు పలువురిని ఆకట్టుకున్నాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుపతి న్యూమిస్మాటిక్ అండ్ ఫిలటెలిక్ సొసైటీ ఆధ్వర్యంలో రీజినల్ సైన్స్ సెంటర్‌లో ఆదివారం పురాతన నాణేలు, స్టాంపుల ప్రదర్శన నిర్వహించారు. టి.సురేష్‌రెడ్డి, జీవీ సింహాద్రి, కేటీ హనుమంతరావు, సలీం తదితరుల బృందం నిర్వహించిన ప్రదర్శనను సైన్స్ సెంటర్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ శ్రీనివాస నెహ్రూ ప్రారంభించారు. పురాతన నాణేలు, పాత కరెన్సీ నోట్లు, విదేశీ నాణేలు ఇక్కడ కొలువుదీరాయి.

శ్రీహరి నాయుడికి పలువురి శుభాకాంక్షలు



తిరుపతి, జనవరి26(ఆంధ్రజ్యోతి) : టీడీపీ నేత, 14వ డివిజన్ ఇన్‌చార్జి శ్రీహరినాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం నగరంలో ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆయనకు శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలిపారు. పలుచోట్ల అన్నదానం చేశారు.



రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టర్ వెంకటేశ్వర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న భాకరాపేట తహసీల్దారు జనార్దన్ రాజు - భాకరాపేట విలేజ్ సర్వేయర్ చంద్రశేఖర్ - జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ రాజేంద్ర.

సర్వదర్శనానికి 8 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 10 గంటల సమయం పడుతోంది. ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 18 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 4 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచిఉన్నారు.

● శుక్రవారం నాటి హుండీ ఆదాయం: రూ.3.07 కోట్లు ● శనివారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 77,651 ● తలనీలాలు సమర్పించినవారు: 26,677

వృద్ధులకు పరుపుల పంపిణీ



తిరుపతిరూరల్, జనవరి26(ఆంధ్రజ్యోతి): సి.గొల్లపల్లెకి చెందిన మానసిక వికలాంగులు, వృద్ధులకు దీనజనసేవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం రూరల్ సీఐ చిన్నగోవిందు, ఎస్ఐ రామకృష్ణ చేతుల మీదుగా పరుపులు, దిండ్లను పంపిణీ చేశారు. సమితి అధ్యక్షుడు పవిత్ర కళ్యాణ్, శశికళరెడ్డి, ఉపసర్పంచ్ చొక్కారెడ్డిగారి చెంగారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఎ.చెంగారెడ్డి, వెంకటరెడ్డి, రాంబాబు, రవి పాల్గొన్నారు.

అటవీ శాఖ సిబ్బందికి ప్రశంసాపత్రాలు

తిరుపతి(మంగళం), జనవరి 26(ఆంధ్రజ్యోతి): అటవీశాఖ కార్యాలయాల్లో ఆదివారం ఘనంగా గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. కపిలతీర్థం వద్ద సీసీఎఫ్ కార్యాలయంలో సీసీఎఫ్ సెల్వం జెండాను ఎగురవేశారు. జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్ జాతీయ జెండాను ఎగురవేశారు. టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో ఎస్పీ శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. జూపార్క్‌లో ఏసీఎఫ్ నాగభూషణం జెండా ఎగురవేశారు. బయో ట్రీమ్‌లో స్టేట్ సెల్వి కల్చరిస్ట్ నరేందిరన్ జెండా ఆవిష్కరించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ కార్యాలయంలో శ్రీనివాసులు ఆవిష్కరించారు. రేంజర్లు సుదర్శన్ రెడ్డి, లక్ష్మీపతి, మాధవి పాల్గొన్నారు.

15 ఎర్రచందనం దుంగల స్వాధీనం



పట్టుబడ్డ దుంగలతో అటవీ శాఖ అధికారులు

తిరుపతి(మంగళం), జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అటవీ శాఖ అధికారులు ఆదివారం మామండూరు సౌత్‌బీట్ సమీపంలో రేణిగుంట కడప రహదారిలో 15 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి రేంజ్ అటవీ శాఖ అధికారి సుదర్శన్ రెడ్డికి అందిన రహస్య సమాచారం మేరకు శనివారం అర్ధరాత్రి నుంచి రేణిగుంట కడప రహదారిలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఏపీ03టీ2930 నెంబర్ గల క్వాలిస్ వాహనం కడప వైపు వేగంగా రావడంతో ఆపేందుకు ప్రయత్నించారు. స్మగ్లర్లు వాహనాన్ని వదిలి పారిపోయారు. అందులోని 15 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. కారును సీజ్ చేశారు. తనిఖీల్లో డీఆర్వో గౌస్ కరీం, ఎఫ్‌బీవోలు శరవణ కుమార్, సుబ్రమణ్యం, జాన్ సామ్యూల్ పాల్గొన్నారు.

ఊరూవాడా ఘనంగా గణతంత్ర వేడుకలు




ఎంబీయూలో జెండా వందనం చేస్తున్న వర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ మోహన్‌బాబు -చంద్రగిరి హీరా కాలేజిలో రిపబ్లిక్ వేడుకలో పాల్గొన్న విద్యార్థులు

చంద్రగిరి, జనవరి 26(ఆంధ్రజ్యోతి): మండలంలో గణతంత్ర దిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ శివరామసుబ్బయ్య, రిజిస్ట్రార్ కొండారెడ్డి, సీఐ సుబ్బరామిరెడ్డి, ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, సర్పంచ్ రూపారామ్మూర్తి, ఈవో మహేశ్వరయ్యలు తమ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. కల్యాణి డ్యామ్ పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం జెండా వందనం చేశారు. శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఎంబీయూ ఛాన్సలర్ డాక్టర్ మోహన్‌బాబు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రొవోస్ట్ ఛాన్సలర్ నాగరాజరామారావ్, రిజిస్ట్రార్ సారథి, సిబ్బంది పాల్గొన్నారు. **భాకరాపేట:** తహసీల్దారు జనార్దన్‌రాజు, ఈవోపీఆర్‌ఆర్‌డీ సోమశేఖరరెడ్డి, రేంజర్ వెంకటరమణ తమ కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు. **పాకాల :** తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సంతోష్‌సాయి, ఎంపీడీవో కార్యాలయంలో ఏవో రవిచంద్ర, పోలీస్ స్టేషన్‌లో సీఐ సుదర్శన్ ప్రసాద్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ రహమతుల్లా, సీఎస్ఐ చర్చిలో పాస్టర్ ప్రేమ్ కుమార్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం, జడ్పీటీసీ నంగా పద్మజరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్, ఈవోపీఆర్డీ శశిరేఖ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రాపురం:** మండల ప్రజాపరిషత్ కార్యాలయ భవనంలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, ఎంపీడీవో ఇందిరమ్మ జెండా ఆవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయ భవనంలో తహసీల్దారు వెంకటరమణ, డీటీ అన్వర్‌బాషా, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ రామాంజనేయులు జెండా ఎగురవేశారు. **తిరుపతిరూరల్:** రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం ఎంఆర్‌పల్లెజెడ్పీ హైస్కూల్‌లో అసిస్టెంట్ హెచ్‌ఎం కనకరాజు, వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అయ్యంగారు బాలసుబ్రమణ్యం, ఓటేరులో టీడీపీ నాయకులు ఎం.సూర్యకిరణ్, ఇస్మాయిల్, కుమార్, లింగేశ్వర నగర్ సచివాలయంలో సర్పంచ్ ముసుగు కోటేశ్వరరావు,కార్యదర్శి సుచరిత అవిలాలలో సర్పంచ్ చెందిలి వెంకటరమణ, సెక్రటరీ శ్రీలేఖ, తుమ్మలగుంటలో సర్పంచ్ సుబ్బరామిరెడ్డి, బిరుదాల భాస్కర్‌రెడ్డి పతాకానికి వందనం చేశారు.



రామచంద్రపురంలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి



ఎంఆర్‌పల్లె జెడ్పీహైస్కూల్‌లో గణతంత్ర వేడుక

భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం



గణతంత్ర వేడుకలో పతాక వందనం చేస్తున్న టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి

తిరుమల, జనవరి26(ఆంధ్రజ్యోతి): భక్తుల, శ్రీవారిసేవకుల అభిప్రాయాలను తెలుసుకుని మరింత సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి అన్నారు. గోకులం విశ్రాంతి భవనం ప్రాంగణంలో ఆదివారం గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నప్రసాదాలు, క్యూలైన్ల నిర్వహణలో మార్పులు చేశామన్నారు. నాణ్యమైన అన్నప్రసాదాల కోసం అత్యాధునిక యంత్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. మరమ్మతులు త్వరగా పూర్తిచేసి మరికొన్ని వసతిగదులు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో సీఈ సత్యనారాయణ, వీజీవోలు రాంకుమార్, సురేంద్ర, పలు విభాగాల అధికారులు, ఎస్వీ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనం స్థలాన్ని కాపాడండి



నిరసన తెలుపుతున్న ఆందోళనకారులు

తిరుపతి(మంగళం) జనవరి 26(ఆంధ్రజ్యోతి): చెన్నారెడ్డి కాలనీ ప్రధాన రహదారిలో బీఆర్ అంబేడ్కర్ కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం కేటాయించిన స్థలం కబ్జాకు గురవుతోందని, దాన్ని కాపాడాలని ఎస్సీ, ఎస్టీ, బీసీలు కోరారు. ఈ మేరకు ప్లకార్డులతో నిరసన తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఏడు కాలనీల బలహీనవర్గాల అభ్యున్నతి సంఘం ఆర్గనైజర్ వీఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, కార్యదర్శి జయప్రకాష్ మాట్లాడుతూ కమ్యూనిటీ భవనం కోసం దశాబ్దాలుగా ఎదురు చూస్తున్నామన్నారు. 2007లో కేటాయించిన ఈ స్థలం కబ్జాకు గురికాకముందే భవనం నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పుణీతమ్మ, సంఘం ఉపాధ్యక్షుడు వెంకటేష్, పి.అరుణ్, టి.దేవరాజులు, సంఘం కార్యవర్గ సభ్యులు జయరాజ్, పురుషోత్తం పాల్గొన్నారు.

పేకాడుతున్న ఆరుగురి అరెస్ట్

పాకాల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మద్దినాయనిపల్లె సమీపంలోని శేషాపురం వద్ద గుట్టలో పేకాట శిబిరంపై ఆదివారం తిరుపతి స్పెషల్ పార్టీ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్ట్ చేసి 6మోటారు సైకిళ్లు, రూ.3,630 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సుదర్శన ప్రసాద్ తెలిపారు. అరెస్టయిన నిందితుల్లో ఎస్ఆర్‌పురం, పాకాల భారతమిట్ట, పంటపల్లె, ఇరంగారిపల్లె, పెరుమాళ్లపల్లెలకు చెందిన వారు ఉన్నారు.

టెన్త్ టాపర్ విద్యార్థినికి పారితోషికం అందజేత

ఎర్రావారిపాలెం, జనవరి26 (ఆంధ్రజ్యోతి): బోడేవాండ్లపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యాసంవత్సరంలో 10వ తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచిన ఎన్.పవిత్రకు ప్రోత్సాహకం కింద ఆదివారం రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ అన్నసముద్రం మధు, ఎంపీటీసీ సభ్యురాలు ఈశ్వరమ్మ రూ.5వేలు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, మణినాయుడు, టీడీపీ నాయకుడు వెంకటేశ్వరరెడ్డి ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అబ్బురపరచిన పోలీసు జాగిలాల విన్యాసం



కలెక్టర్, ఎస్పీల చేతుల మీదుగా అవార్డులు అందుకుంటున్న అధికారులు

తిరుపతి (నేరవిభాగం), జనవరి 26 (ఆంధ్రజ్యోతి): రిజర్వు అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐ వీరయ్య ఆధ్వర్యంలో పోలీసు జాగిలాల విన్యాసాలు సభికులను అబ్బురపరచాయి. సైని, క్యాండి, లీల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కలెక్టర్, ఎస్పీల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



కలెక్టరు నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న కార్మికశాఖ అసిస్టెంట్ కమిషనరు చిన్న లాలప్ప



సాంస్కృతిక కార్యక్రమంలో మొదటి బహుమతి కైవసం చేసుకున్న ఎస్వీ డబ్ల్యూ డిగ్రీ కళాశాల (మూకాభినయం)



ఉత్తమ శకటంగా మొదటి బహుమతి అందుకున్న డీఆర్‌డీఏ అధికారులు

తిరుపతి(కలెక్టరేట్), జనవరి 26(ఆంధ్రజ్యోతి): గణతంత్ర వేడుకల్లో జిల్లాలోపలు పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జాతీయ భావన, దేశీయ సంస్కృతి, సంప్రదాయాలు, భినత్వంలో ఏకత్వం,వసుధైక కుటుంబం, దేశభక్తుల త్యాగనిరితి తదితర అంశాలను తెలుపుతూ చిన్నారులు ప్రదర్శించిన నృత్య రూపకాలు లరించాయి. తిరుపతి పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు చేసిన మూకాభినయం ప్రదర్శనకు మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు. ఇక తిరుపతికి చెందిన బాలికల ఉన్నత పాఠశాల ప్రదర్శించిన జయహో జయహోకు రెండవ బహుమతి లభించింది. తిరుపతికి చెందిన ఎంజేపీఏపీబీసీడబ్ల్యూఆర్ఎస్ (బాలికలు) రంగోలి బారే డోలున అనే ప్రదర్శనకు మూడవ బహుమతి లభించింది. ఇకపలువురు నృత్యప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకుంది.

ఆకట్టుకున్న వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్

వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పరిశీలించారు. మహిళా పోలీస్‌స్టేషన్, సైబర్‌క్రైమ్ వింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ, పట్టుపరిశ్రమశాఖ, పర్యాటకశాఖ, జిల్ల వైద్య ఆరోగ్యశాఖ, చేనేత, జౌళిశాఖ, మత్స్య శాఖ, అటవీశాఖ, పశుసంవర్ధకశాఖ వంటి స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. తిరుపతి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు సంబంధించిన ఉన్నతి పథకం ద్వారా ఎస్‌సీ స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఐదుగురికి ఆటోలను పంపిణీ చేశారు. 2,198స్వయం సహాయక సంఘాలలోని 20,300మంది సంఘ సభ్యులకు బ్యాంకు లింకేజీ,స్త్రీనిధి, ఉన్నతి పథకాల లబ్ధిదారులకు రూ.279.3కోట్లు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మహిళా సంఘాలకు రూ.2.72కోట్లు రుణాల మెగా చెక్కులను లబ్ధిదారులకు అందజేవారు. సూక్ష్మ నీటి సాగు పథకం ద్వారా ఏడుగురు రైతులకు కలిపి డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను అందజేశారు.

ఆర్ట్ ఎగ్జిబిషన్ శాశ్వత గ్యాలరీ ఏర్పాటుకు చర్యలు

● కలెక్టర్ వెంకటేశ్వర్
● ముగిసిన మహిళల ఆర్ట్ ఎగ్జిబిషన్




ఎగ్జిబిషన్‌లో చిత్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్ - ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్,వేదికపై చిత్రకారులు

తిరుపతి అర్బన్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో ఆర్ట్ ఎగ్జిబిషన్‌కు శాశ్వత గ్యాలరీ అవసరమని కలెక్టర్ డాక్టర్.ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. స్థానిక ఉదయా ఇంటర్నేషనల్ హోటల్లో 8 మంది మహిళా చిత్రకారుల బృందం పద్మావతి చిత్రాలయం పేరిట రెండు రోజుల పాటు నిర్వహించిన ఎగ్జిబిషన్ ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ఆయన గ్యాలరీలో చిత్రాలను ఆసక్తిగా తిలకించారు. చిత్రకారులు కిరణ్‌కుమారి(స్టిల్‌ఆర్ట్), గాయత్రీదేవి(తంజావూరు), రాగిమాను శ్రీదేవి(సంప్రదాయ చిత్రకళ), బి.అర్చన(నిర్మల్, మధుబని), కలంకారీ(ఊర్మిళ), లావణ్య(మండల), సాయిదివ్య, జానకి(మోడన్‌ఆర్ట్)లతో మాట్లాడి చిత్రాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం ఇలాంటి ప్రదర్శనలు అందుబాటులో ఉండేలా శాశ్వత గ్యాలరీ ఏర్పాటుకు ప్రభుత్వం తరపున సహాయ చర్యలు చేపడతామన్నారు. ఆర్థికంగా కూడా ప్రోత్సాహించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ చిత్రకారులను స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది తయారుకావాలని ఆకాంక్షించారు. చిత్రకారులు కలెక్టర్‌ను సత్కరించారు. సీనియర్ ఆర్టిస్టులు సింగపల్లి సత్యనారాయణ, ఆనంద, ఆర్ట్ సొసైటీ అధ్యక్షులు హేమాద్రిఆచారి, వేమాన విజ్ఞాన కేంద్ర ప్రతినిధులు టెంకాయల దామోదరం, మల్లారపు నాగార్జున, నడ్డి నారాయణలను సన్మానించారు.

పోలీసు కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ హర్షవర్ధన రాజు

తిరుపతి(నేరవిభాగం), జనవరి 26(ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ హర్షవర్ధన రాజు జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. అదనపు ఎస్పీలు వెంకట్రావు, సిబ్బంది పాల్గొన్నారు. ఏసీబీ కార్యాలయంలో అదనపు ఎస్పీ విమలకుమారి, విజిలెన్సు కార్యాలయంలో ఎస్పీ కరీముల్లా షరీఫ్, మైనింగ్ కార్యాలయంలో నాయక్, జిల్లా పౌరసరఫరాల శాఖలో డీఎస్‌వో శేషాచలం రాజు, ఇన్‌కంట్యాక్స్ కార్యాలయంలో జాయింట్ కమిషనర్ వంశీధర్, జీఎస్టీ కార్యాలయంలో సహాయ కమిషనర్ శ్రీనివాసులు నాయుడు, కేంద్ర ప్రభుత్వ జీఎస్టీ కార్యాలయంలో కమిషనర్ సతీష్ దావ్‌లే, సూపరింటెండెంట్ లతీఫ్ జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు.

శ్రీనివాస క్రీడా సముదాయంలో..



జెండా ఎగురవేస్తున్న రవినాయుడు - బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నేతలు

తిరుపతి అర్బన్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): శ్రీనివాస క్రీడా సముదాయంలో శాప్ చైర్మన్ రవినాయుడు ఆధ్వర్యంలో జెండా పండుగ నిర్వహించారు. డీఎస్‌డీవో సయ్యద్‌సాహెబ్, శిక్షకులు, క్రీడాకారులు పాల్గొన్నారు. కొర్లగుంటలోని శ్రీ బాలాజీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎం.తంగవేలు, అధ్యక్షులు శేఖర్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ప్రజారవాణాధికారి కార్యాలయంలో డీపీటీవో జి.నరసింహులు జెండా ఆవిష్కరించారు. ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. చెన్నారెడ్డి కాలనీలోని సెట్విన్ కార్యాలయం వద్ద సీఈవో కె.మోహన్‌కుమార్ ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. గాంధీరోడ్డులోని కస్తూర్బాగాంధీ కేంద్ర ట్రస్టు చైర్మన్ పి.సి.రాయలు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మంగళం ట్రెండ్స్ పాఠశాలలో హెచ్‌ఎం కేశవులనాయుడు ఆధ్వర్యంలో జాతీయజెండాను ఆవిష్కరించారు.

ఆస్పత్రుల్లో..



స్విమ్స్ - ఎస్వీ వైద్య కళాశాలలో జెండాకు వందనం

తిరుపతి(వైద్యం), జనవరి 26(ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని పలు ప్రభుత్వాస్పత్రులు, వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. స్విమ్స్‌లో డైరెక్టర్ ఆర్వీకుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి, ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎస్వీ వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్, రుయాస్పత్రిలో సూపరింటెండెంట్ రవిప్రభు, ప్రసూతి ఆస్పత్రిలో సూపరింటెండెంట్ పార్థసారథిరెడ్డి, ఈఎస్‌ఐ ఆస్పత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ శ్యాంబాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్‌లు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఉత్తమ సేవలు అందించిన వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. నెహ్రూనగర్‌లోని నూరాని మసీదులో ముస్లింలు గణతంత్ర వేడుకలు నిర్వహించారు. మతపెద్దలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు.

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో..



పారిశుధ్య సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే, కమిషనర్

తిరుపతి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరీష పాల్గొన్న ఈ కార్యక్రమంలో కమిషనర్ మౌర్య జెండా ఎగురవేశారు. రాజ్యాంగ విలువలు కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, పారిశుధ్యంతో పాటు అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీసీ చరణ్‌తేజ్ రెడ్డి, డీసీ అమరయ్య, ఎస్‌ఈ శ్యాంసుందర్, ఎంఈ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, కార్పొరేటర్లు అన్నా అనిత, అంజనేయులు, కోఆప్షన్ మెంబరు రుద్రరాజు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

● తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) కార్యాలయ ఆవరణలో జరిగిన గణతంత్ర వేడుకల్లో వీసీ మౌర్య, సెక్రటరీ వెంకటనారాయణ తదితరులు పాల్గొని, జెండా ఆవిష్కరించారు.

మంత్రి నాదెండ్లను కలిసిన జన సైనికులు



తిరుపతి అర్బన్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదేండ్ల మనోహర్‌ను తిరుపతి జనసేన నాయకులు కిరణ్‌రాయల్, పట్టణాధ్యక్షుడు రాజారెడ్డి ఆదివారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీవారి లడ్డూప్రసాదాలు అందజేశారు. పార్టీ కోసం శ్రమించిన వారికి న్యాయం చేయాలని కోరారు. జనసేన నాయకులు హరీష్, బాబ్జి వారి వెంట ఉన్నారు.

ఎమరాల్డ్స్‌లో ఘనంగా స్పార్క్-2కే25 పోటీలు



విజేతలతో ఎమరాల్డ్స్ డైరెక్టర్లు గిరిధర్, విశ్వనాథ్

తిరుపతి(గాంధీరోడ్డు), జనవరి 26: ఎల్‌బీసీ రోడ్డులోని ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాలలో స్పార్క్-2కే25 గ్రాండ్‌ఫినాలే పోటీలను ఘనంగా నిర్వహించారు. ఇంటర్మీడియట్ కోర్సులు చదివే విద్యార్థులలో ఆంగ్లభాషా నైపుణ్యాలను పెంచేందుకు ఏటా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.మునిరత్నం పేర్కొన్నారు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి నిరంజన్‌రెడ్డికి స్పార్క్ ఆఫ్ ది ఇయర్ అవార్డు, రూ.5వేల నగదు బహుమతి, రెండవ స్థానం సాధించిన డింపుల్ కారుణ్యకు రూ.3వేల నగదు, మూడో స్థానంలో నిలచిన సుదేవికి రూ.వెయ్యి నగదు బహుమతితోపాటు సర్టిఫికెట్లను డైరెక్టర్లు గిరిధర్, విశ్వనాథ్‌లు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా పాల్ సుధాకర్, సైమన్ శ్రీహరి వ్యవహరించారు. అసిస్టెంట్ డైరెక్టర్లు జానకిరామ్, నాదముని, శ్రీనివాసులు, పార్థసారథి, ప్రిన్సిపాల్ మదన్‌మోహన్, భానుకిరణ్ పాల్గొన్నారు.

రేపటి నుంచి ఆగమ సదస్సు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జనవరి 26 (ఆంధ్రజ్యోతి): సంస్కృత యూనివర్సిటీలో మంగళవారం నుంచి వైఖానస పాంచరాత్ర శైవాగమ అర్చకులకు సదస్సు నిర్వహించనున్నారు. కంచి కామకోటి యూనివర్సిటీ, తొండవాడ పాఠశాల, వేద వర్సిటీ నుంచి 40మంది ప్రతినిధులు హాజరుకానున్నారు.

శ్రీవారి సేవలో సుభాష్ పాలేకర్



తిరుమల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయ నిపుణుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత సుభాష్ పాలేకర్ ఆదివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆలయంలోకి వెళ్లిన ముందుగా ధ్వజస్తంభానికి మొక్కుకుని తర్వాత గర్భాలయంలోని మూల విరాట్టును దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకమండపానికి చేరుకున్న సుభాష్ పాలేకర్‌కు వేదపండితులు ఆశీర్వచనం చేయగా అధికారులు లడ్డూప్రసాదాలు అందజేశారు.



ముత్యమారియమ్మ ఆలయం వద్ద పేరుకుపోయిన చెత్త



రాజీవ్‌గాంధీ కాలనీ ప్రధాన రహదారిలో పేరుకున్న చెత్త

అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా.. ఆంధ్రజ్యోతి

సమస్యలకు 'సజీవ'కోన

- ఎటుచూసినా పారిశుధ్య లోపం
- తాగునీటికి తప్పని తిప్పలు - గుంతలమయంగా రోడ్లు

జీవకోన.. తిరుపతి నగరానికి అత్యంత కీలకమైన ప్రాంతం. కపిలతీర్థం సమీపాన శేషాచల కొండకు ఆనుకుని ఈశాన్యంలో ఉండే ఈ ప్రాంతం రాజకీయ నాయకులకు ఓ సెంటిమెంట్. ఎన్నికలు దగ్గర పడగానే రాజకీయ పార్టీలకు జీవకోన గుర్తుకొస్తుంది. ఇక్కడి నుంచే ప్రచార ఢంకా మోగించేందుకు పోటీపడతారు. కానీ ఎన్నికలైన తర్వాత అటువైపు కన్నెత్తి చూసేందుకు కూడా ఇష్టపడరు. శ్రామిక, కార్మిక వర్గాలు అధికంగా ఉండే ఈ ప్రాంతం తిరుపతికి మానవ వనరుగా కనిపిస్తుంది. పేరులో కోన ఉంది కానీ గుక్కెటి నీటికోసం ఇక్కడి నివాసితులు దశాబ్దాలుగా తంటాలు పడుతూనే ఉన్నారు. తాగునీటి కష్టాలు, పారిశుధ్య లోపాలపై 'ఆంధ్రజ్యోతి' సచిత్రాలివి...

- తిరుపతి (జీవకోన), ఆంధ్రజ్యోతి

పారిశుధ్య లోపంతో పరేషాన్

కపిలతీర్థం నుంచి శివజ్యోతినగర్ మీదుగా జీవకోన నుంచి ప్రవహించే పెద్ద కాలువ చెత్తతో నిండిపోయి ఉంటుంది. భారీ వర్షాల సమయంలో కాలువలో నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. శివజ్యోతి నగర్‌లోని హిల్టన్ టవర్స్ అపార్ట్‌మెంట్ వద్ద, ముత్యమారియమ్మ ఆలయం సమీపంలోని కాలువ మార్గంలో చెత్త ఎక్కువగా పేరుకుపోయివుంది. దోమలకు ఆవాసంగా మారడంతో అక్కడి ప్రజలు తరుచూ అనారోగ్యం బారినపడుతున్నారు. కాలువలో చెత్తవేయనీయకుండా ప్రజల్లో అవగాహన కల్పించడం, సకాలంలో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించడం ద్వారా దీన్ని నివారించవచ్చు.



ఎన్‌ఎస్‌సీ నగర్‌లో నీటి కష్టాలు

నీటికష్టం..తీరేదెప్పుడు?

జీవకోన పరిధిలోని రాజీవ్ గాంధీ కాలనీ, సత్యనారాయణపురం, సాయినగర్, క్రాంతినగర్, పార్వతీపురం, సంతోషమ్మ నగర్, శ్రీనగర్ కాలనీల్లో నీటి సమస్య ఎక్కువగా ఉంది. మూడు రోజులకోసారి తెలుగుగంగ నీటి సరఫరా జరుగుతుండడంతో ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కువ కుటుంబాలు తెలుగుగంగపైనే ఆధారపడడంతో వారికష్టాలు వర్ణనాతీతం. బోర్లు ఉన్నవాళ్ల ఇళ్లకు వెళ్లి తలా రెండు, మూడు బిందెలు అడుక్కొని వాడుకోవాల్సి వస్తోంది. కాస్త కలిగినోళ్లు ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోంది. రోజు మార్చి రోజు నీటిని విడుదల చేసినా, పాడైన బోర్లు మరమ్మతులకు నోచుకున్నా నీటి కష్టం నుంచి బయటపడొచ్చని స్థానికులు కోరుతున్నారు.



రాఘవేంద్రనగర్ సమీపంలో దెబ్బతిన్న రోడ్డు



గోవింద్‌నగర్ వద్ద ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

● నేపథ్యం..

జీవకోన పరిధిలో రాజీవ్‌గాంధీ కాలనీ, సత్యనారాయణపురం, సాయినగర్, క్రాంతినగర్, పార్వతీపురం, సంతోషమ్మ నగర్, శ్రీనగర్ కాలనీలున్నాయి. 5 డివిజన్లు కలిగిన ఈ ప్రాంతంలో 12వేలకు పైగా గృహాలు, సుమారు 60వేల జనాభా కలిగి ఉంది. ఇక్కడ వెలిసిన జీవలింగేశ్వర స్వామి ఆలయానికి ప్రత్యేక గుర్తింపు ఉంది.

జీవకోన ముఖచిత్రం

ఇక్కడున్న కాలనీలు	- 7
డివిజన్లు	- 5
నివాస గృహాలు	- 12
జనాభా	- 60వేలు

రాళ్లు తేలిన రోడ్లు

జీవకోన ప్రధాన రోడ్ల వరకు బాగానే ఉన్నా అంతర్గత రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. రాళ్లు తేలిన రోడ్లు అక్కడి వాసులను వెక్కిరిస్తున్నాయి. రాజీవ్ గాంధీ కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డు కూడా దెబ్బతింది. తిరుమల బైపాస్ రోడ్డు నుంచి సత్యనారాయణపురానికి వెళ్లే రోడ్డు (విరజా మార్గం) కోర్టు వివాదం కారణంగా వందమీటర్ల వరకు నిలిచిపోయింది. తిరుపతి నగరపాలక సంస్థ, అధికార పార్టీ నాయకులు చొరవ చూపి అంతర్గత రోడ్ల మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యాలయాల్లో త్రివర్ణ పతాక రెపరెపలు



శ్రీచైతన్య స్కూల్ - అంబేడ్కర్ గ్లోబల్ లా ఇన్‌స్టిట్యూట్ - విశ్వం స్కూల్ వేడుకల్లో యాజమాన్యాలు, విద్యార్థులు

తిరుపతి(గాంధీరోడ్డు), జనవరి 26 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడింది. విద్యార్థుల జాతీయ నాయకుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రతిభచాటిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేశారు. జీఎస్ మాడవీధిలోని శ్రీచైతన్య స్కూల్‌లో ఏజీఎం సురేష్‌తో ప్రిన్సిపాల్ జయప్రకాశ్ కలసి జాతీయ జెండాను ఎగురవేశారు. వైస్ ప్రిన్సిపాల్ కిశోర్‌బాబు, జోనల్ అకడమిక్ కోఆర్డినేటర్ బాలాజీ, డీన్ సురేష్, సీఅండ్‌ఎం ఇన్‌చార్జి నరేంద్రబాబు, ప్రైమరీ ఇన్‌చార్జి అర్చన పాల్గొన్నారు. రేణిగుంట రోడ్డులోని అంబేడ్కర్ గ్లోబల్ లా ఇన్‌స్టిట్యూట్‌లో చైర్మన్ డాక్టర్ ఆర్.తిప్పారెడ్డి జాతీయజెండాకు వందనం సమర్పించారు. వరదరాజ నగర్, జీవకోనలోని విశ్వం స్కూల్స్‌లో చైర్మన్ డాక్టర్ ఎన్.విశ్వనాథ రెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించారు. చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణతో సందడి చేశారు. కరస్పాండెంట్ విశ్వ తులసి, అకడమిక్ డైరెక్టర్ విశ్వచందన్‌రెడ్డి, విశ్వశ్రీ పాల్గొన్నారు. బైరాగిపట్టెడలోని ఎంజీఎం స్కూల్‌లో హెచ్‌ఎం మద్దెల మునిశారద జాతీయజెండా ఎగురవేసి, వందనం సమర్పించారు. జేసీఐ ఆధ్వర్యంలో విద్యార్థులు, టీచర్లకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ఎస్వీ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సి.ప్రకాశ్‌బాబు జాతీయ జెండాకు వందనం సమర్పించారు. ప్రతిభచాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

జాతీయ జెండా రెపరెపలు



ప్రశంసాపత్రం అందుకుంటున్న ఈఈ వాసురెడ్డి

రాస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



తిరుపతి రైల్వేస్టేషన్‌లో జెండా ఆవిష్కరణ

తిరుపతి(ఆటోనగర్), జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి రైల్వేస్టేషన్ భవనంపై స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్వీ యూనివర్సిటీ ఎదుట ఉన్న ఆర్పీఎఫ్ బ్యారెక్స్ వద్ద ఐటీఎఫ్ మధుసూదన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్టేషన్ మేనేజర్లు, ఎస్ఎస్ఈలు, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. విద్యుత్ ఎస్ఈ కార్యాలయంలో ఎస్ఈ సురేంద్ర నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సర్కిల్ పరిధిలో ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. రాస్ ప్రధాన కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటరత్నం నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తిరుపతి యశోదానగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో మల్లవరపు నాగార్జున ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు పి.హరినాథరెడ్డి, ఎ.రామానాయుడు, పి.మురళి, సి.పెంచలయ్య పతాకావిష్కరణ చేశారు. రైతుల సమస్యలపై ఆమరణ దీక్ష చేస్తున్న దలేవాల్‌కు సంఘీభావంగా వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు బాలాజీ కాలనీలోని మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహం నుంచి పురవీధుల్లో స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఆర్సీ రోడ్డులోని అబుబకర్ షాదీమహల్ వద్ద తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.మహబుబ్ బాషా ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పిల్లలకు క్రీడా సామగ్రి అందజేశారు.

యూనివర్సిటీలు.. కాలేజీల్లో గణతంత్ర వేడుకలు



సుభాష్ పాలేకర్ - వీసీ అప్పారావు - వీసీ రాణీసదాశివమూర్తి పతాకావిష్కరణ

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జనవరి 26 (ఆంధ్రజ్యోతి): యూనివర్సిటీలు, కాలేజీల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్వీయూ తారకరామా స్టేడియంలో వీసీ అప్పారావు పతాకావిష్కరణ చేశారు. రిజిస్ట్రార్ భూపతినాయుడు పాల్గొన్నారు. ● పద్మావతి వర్సిటీ మైదానంలో ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ పతాకావిష్కరణ చేశారు. వీసీ ఉమ, రిజిస్ట్రార్ రజని పాల్గొన్నారు. ● వేద వర్సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో వీసీ రాణీసదాశివమూర్తి పతాకావిష్కరణ చేశారు. రిజిస్ట్రార్ తారకరామకుమారశర్మ పాల్గొన్నారు. ● వ్యవసాయ కాలేజీలో అసోసియేట్ డీన్ ఎవీ రమణ పాల్గొన్నారు. ● గణతంత్ర వేడుకల్లో భాగంగా మైమ్ ప్రదర్శనకు పద్మావతి కాలేజీ విద్యార్థులకు మొదటి స్థానం లభించింది. ఈ బృందానికి నేతృత్వం వహించిన పత్తిపాటి వివేక్ చౌదరికి కలెక్టర్ వెంకటేశ్వర్ ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు.



క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్




కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న కలెక్టర్ కార్యాలయ లీగల్ సెల్ డిప్యూటీ తహసీల్దార్ రేఖ

బీజేపీలో వైసీపీ నేతల చేరిక



తిరుపతి(ఉపాధ్యాయనగర్), జనవరి 26 (ఆంధ్రజ్యోతి): వైసీపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఆదివారం బీజేపీలో చేరారు. నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ సమక్షంలో వారు కండువా కప్పుకున్నారు. ఇందులో లింగేశ్వర్‌నగర్ పంచాయతీ ఉప సర్పంచ్ సేతుమాధవ్‌రెడ్డి, ప్రముఖ రియల్టర్ శంకర్‌యాదవ్, అశోక్‌నాయక్, ప్రభాకర్‌తో పాటు సుమారు 50 మంది కార్యకర్తలు ఉన్నారు. సామంచి మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి నడుచుకోవాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పెనుపాల చంద్రశేఖర్, నరేష్, శ్రీహరి, జీవన్, గవ్వల అశోక్, శీను పాల్గొన్నారు.




టీటీడీ ఏడీ భవనం వద్ద వేడుకలకు హాజరయ్యే అతిథులకు గుర్రంపై నుంచి క్యాడెట్ల స్వాగతం.. తిరుపతి పోలీసు పరేడ్ మైదానంలో పోలీసు, ఏఆర్ దళాలు.. పోలీసు జాగిలం విన్యాసం.. షార్ (శ్రీహరికోట)లో సీఐఎస్ఎఫ్ బలగాల విన్యాసాలు - తిరుపతిలో మూకాభినయం ప్రదర్శన

టీటీడీ ఏడీ భవనం వద్ద జరిగిన గణతంత్ర వేడుకల్లో ఉత్తమసేవలు అందించిన వివిధ విభాగాలకు చెందిన 36 మంది అధికారులు, 267 మంది ఉద్యోగులు, ఎస్వీబీసీలో ఏడుగురికి 5 గ్రాముల శ్రీవారి వెండి డాలర్, ప్రశంసాపత్రాలు అందజేశారు.



టీటీడీ ఈవో శ్యామలరావు నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న ఎఫ్ఏ అండ్ సీఏవో బాలాజీ

చీఫ్ ఇంజనీరు సత్యనారాయణ | పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు రవి | రవాణా, ఐటీ జీఎం శేషారెడ్డి | తిరుపతి ఎస్ఈ మనోహరం | అమ్మవారి ఆలయ డిప్యూటీ ఈవో గోవిందరాజన్ | ఆర్-1 డిప్యూటీ ఈవో బి.భాస్కర్ | బోర్డు సెల్ డిప్యూటీ ఈవో ఎ.ప్రశాంతి

దాససాహిత్య ప్రాజెక్టు.. ఆనందతీర్థ చార్యులు | తిరుపతి ఈఈ నరసింహమూర్తి | తిరుమల ఈఈ వేణుగోపాల్ | తిరుపతి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జయరాం నాయక్ | డివిజనల్ ఇంజనీరు చంద్రశేఖర్ | అకౌంట్స్ చెకింగ్ స్క్వాడ్ ఆఫీసరు శ్రీలక్ష్మీదేవి | తిరుపతి ఏవీఎస్వో కళావతి | అమ్మవారి ఆలయ ఏవీఎస్వో సతీష్ | తిరుమల ఈఈ రామకోటేశ్వర రావు | ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నాగరాజు | ఈఈ నీరజ

సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఎస్ఎం వేణుగోపాల్ | శ్రీనివాసమంగాపురం ఆలయ ఏఈవో గోపినాథ్ | తిరుపతి ఏఈవో రవి | శ్రీవారి ఆలయ ఏఈవో దొరస్వామి | ఆయుర్వేదిక్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సుశీల | అసిస్టెంట్ ప్రొఫెసర్ భాస్కరరావు | ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కృష్ణ | ఎస్వీబీసీ సీనియర్ మేనేజర్ బ్రాడ్ కాస్టింగ్ కళాధర్ | సీనియర్ ఏవీ రిపోర్టరు టి.పురుషోత్తంనాయుడు | ప్రొడక్షన్ మేనేజర్ ఎం.ఉమాసంజయ్ | ఎస్వీబీసీ సోషల్ మీడియా మేనేజరు రామలక్ష్మి

తిరుపతి జేఈవో ఆఫీస్ సూపరింటెండెంట్ తారకరామ్ | నటరాజ | సీవీఎస్వో ఆఫీస్ సూపరింటెండెంట్ పద్మావతి రామమూర్తి | వెల్ఫేర్ ఆఫీస్ సూపరింటెండెంట్ కవిత | అన్నదానం క్యాంటీన్ సూపర్‌వైజర్ హేమభూషణం | దోనార్ సెల్ జూనియర్ అసిస్టెంట్ కిరణ్‌కుమార్ రెడ్డి | ఒంటిమిట్ట అర్చకుడు రాఘవాచార్యులు | తిరుచానూరు అర్చకుడు శ్రీనివాసాచార్యులు | తిరుచానూరు సీనియర్ పోటు కార్మికుడు శ్రీనివాసన్ | శ్రీవారి ఆలయ అర్చకుడు గోవిందాచార్యులు | సివిల్ అసిస్టెంట్ సర్జన్, డాక్టర్ భరత్



తిరుపతి పరేడ్ మైదానంలో..

ట్రాన్స్‌పోర్టు డీఐ జానకిరామరెడ్డి | కల్యాణకట్ట డిప్యూటీ ఈవో వెంకటయ్య | సీపీఆర్వో ఆఫీస్, ఇంద్రజ | డాక్టర్ రవిశంకర్‌కుమార్ | అమ్మవారి ఆలయ వాహన ఇన్‌స్పెక్టర్ సుభాష్‌నాయుడు



కలెక్టర్‌కు పోలీసు జాగిలం సెల్యూట్





వేడుకలను తిలకిస్తున్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు

జాతీయ పతాకానికి కలెక్టర్, ఎస్పీ, ప్రజాప్రతినిధుల సెల్యూట్

'కసిరెడ్డి'కి నేతల నివాళి



తిరుపతి, జనవరి26(ఆంధ్రజ్యోతి): ఇండో-పాక్ యుద్ధంలో వీరమరణం పొందిన ఎస్వీయూ పూర్వ విద్యార్థి కసిరెడ్డి బల రామ్ రెడ్డి విగ్రహానికి ఆదివారం పలువురు నివాళులర్పించారు. 'కసిరెడ్డి ఖలేజా' శీర్షికన ఆదివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంతో విద్యార్థులు విగ్రహం చూసేందుకు ఆసక్తి చూపించారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు, టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు కొట్టే హేమంత్ రాయల్, పత్తిపాటి వివేక్,టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ఆర్కే నాయుడు, తోట వాసు, రంజిత్, చిన్న, గంగాధర్ తదితర విద్యార్థి సంఘ నాయకులు పూలమాల వేసి కసిరెడ్డి సేవలను కొనియాడారు.



'తిరుమల విజన్' అమలుకు చర్యలు

● గణతంత్ర వేడుకలో టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడి

తిరుమల, జనవరి26(ఆంధ్రజ్యోతి): తిరుమల విజన్-2047 రూపకల్పనకు సీఎం చంద్రబాబు నాయుడు టీటీడీ అధికారులకు పలు సూచనలు చేశారని టీటీడీ ఈవో శ్యామలరావు పేర్కొన్నారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సీఎం సూచనల మేరకు అలిపిరిలో బేస్ క్యాంప్, బహుళస్థాయి పార్కింగ్, స్మార్ట్ పార్కింగ్, లింక్‌రోడ్డుల నిర్మాణం, సబ్‌వేలతోపాటు రామ్‌భగీచా, బాలాజీ బస్టాండ్, పాత సత్రాల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తిరుమలలో భక్తులకు అందిస్తున్న సేవలను ఆయన వివరించారు. రథసప్తమిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మహాకుంభమేళాలో నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేసి శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామన్నారు. అత్యాధునిక యంత్రాలతో అన్నప్రసాదాలు తయారు చేసేందుకు టీవీఎస్ మోటార్ సంస్థతో ఎంఓయూ చేసుకున్నట్టు చెప్పారు. లడ్డూ, అన్నప్రసాదాల తయారీకి వినియోగించే నాణ్యమైన ముడిసరుకుల ఎంపికలో సూచనలు చేసేందుకు రిలయన్స్‌తో ఒప్పందం చేసుకున్నామన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

తొలుత పెరేడ్ మైదానంలో టీటీడీ ఈవో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. భద్రతా సిబ్బంది కవాతు ఆకట్టుకుంది. వివిధ విభాగాలకు చెందిన 36 మంది అధికారులు, 267 మంది ఉద్యోగులు, ఎస్వీబీసీలో ఏడుగురికి 5 గ్రాముల శ్రీవారి వెండి డాలర్, ప్రశంసాపత్రాలను అందజేశారు. డాగ్ స్క్వాడ్ ఇన్‌చార్జ్ అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జాగిలాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, డీఎల్వో వరప్రసాదరావు, సీఈ సత్యనారాయణ, ఎఫ్ఏ అండ్ సీఏవో బాలాజీ, సీపీఆర్వో రవి, అదనపు సీవీఎస్వో శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూఫ్‌టాప్ సోలార్‌కు ప్రాధాన్యం

● గణతంత్ర దిన వేడుకల్లో సదరన్ డిస్కం సీఎండీ సంతోషరావు

తిరుపతి(ఆటోనగర్) జనవరి 26 : సదరన్ డిస్కం పరిధిలోని 8 జిల్లాల్లో రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి తగిన ప్రాధాన్యం ఇస్తామని సదరన్ డిస్కం సీఎండీ కె.సంతోషరావు పేర్కొన్నారు. తిరుపతిలోని సదరన్ డిస్కం కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో సీఎండీ మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి ఉద్యోగులు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఇప్పటికే డిస్కం పరిధిలో 2,049 సర్వీసులకు సంబంధించి పనులు పూర్తయ్యాయని, తద్వారా 7,454 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవుతోందని అన్నారు. తిరుపతి సర్కిల్ పరిధిలోని నారావారిపల్లెలో ప్రయోగాత్మకంగా 25 మంది వినియోగదారులకు సోలార్ సర్వీసులను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన అధికారులకు ప్రశంసాపత్రాలను, జ్ఞాపికలను అందజేశారు. తిరుపతి సర్కిల్‌లో విద్యుత్ చౌర్యం నియంత్రించే డీపీఈ విభాగం ఉద్యోగులకు ప్రత్యేక ప్రశంసాపత్రాలను, జ్ఞాపికలను అందించారు. ఉద్యోగుల పిల్లలకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు వై.లక్ష్మీనరసయ్య, పి.అయూబ్‌ఖాన్, సీజీఎంలు రమణాదేవి, వరకుమార్, ధర్మజ్ఞాని, జానకీరామ్, కె.ఆదిశేషయ్య, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ జనార్దన్‌నాయుడు, సీజీఆర్ఎఫ్ ఛైర్‌పర్సన్ శ్రీనివాస ఆంజనేయమూర్తి, సంస్థ జాయింట్ సెక్రటరీ గోపాలకృష్ణ, జీఎంలు ఎం.కృష్ణారెడ్డి, పి.మురళి, మురళీకుమార్, ఈఈలు, డీవైఈఈలు, ఏఈలు, ఏఏవోలు, పాల్గొన్నారు.



జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న సీఎండీ సంతోషరావు

పోలీసు శాఖ



కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న అడ్మిన్ ఏఎస్పీ వెంకట్రావు

ఏఎస్పీ (శాంతిభద్రతలు) రవిమనోహరాచారి | ఏఆర్ ఏఎస్పీ శ్రీనివాసులు | డీఎస్పీ శ్రీలత | నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు | సైబర్ సెల్ సీఐ వినోద్‌కుమార్ | శ్రీకాళహస్తి టూటౌన్ సీఐ గోపి | వాకాడు సీఐ హుస్సేన్ బాషా | భాకరాపేట సీఐ ఇమ్రాన్ | పుత్తూరు సీఐ కె.సురేంద్ర | సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ

తిరుపతి ఈస్ట్ సీఐ రామకృష్ణ | గంజాయి టాస్క్‌ఫోర్సు సీఐ సుబ్బరాయుడు | వెల్ఫేర్ ఆర్ఐ రమణారెడ్డి | మహిళా స్టేషన్ ఎస్ఐ గిరిజ | ట్రాఫిక్ ఎస్ఐ విజయలక్ష్మి | స్పెషల్ బ్రాంచి హెచ్‌సీ తమిళ ఎనియాన్ | ఎస్పీ గన్‌మ్యాన్ మస్తాన్ | ఎస్పీ సీసీ లక్ష్మీనారాయణ | ఏఎస్పీ సీసీ రాజేష్ | తిరుపతి ఈస్ట్ కానిస్టేబుల్ పురుషోత్తం నాయుడు | అలిపిరి కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం

● ప్రతిభకు పురస్కారాలు



కలెక్టర్ వెంకటేశ్వర్ నుంచి ప్రశంసాపత్రాలు అందుకుటున్న జేసీ శుభం బన్సల్

డీఆర్వో నరసింహులు | తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ | శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవేందర్‌రెడ్డి | జిల్లా వ్యవసాయాధికారి ప్రసాద్‌రావు | ఏపీఐసీసీ జోనల్ మేనేజరు చంద్రశేఖర్

ఏపీఎంఐపీ పీడీ సతీష్ | సూళ్ళూరుపేట ఆర్డీవో కిరణ్మయి | జిల్లా సహకార అధికారి లక్ష్మి

డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ | జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ దశరథరామిరెడ్డి | జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు విశ్వనాథరెడ్డి

జిల్లా మైన్స్ అధికారి బాలాజీనాయక్ | జిల్లా రిజిస్ట్రార్ శ్రీరామ్‌కుమార్ | జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం

జిల్లా టూరిజం అధికారి జనార్దన్‌రెడ్డి | సాంఘిక సంక్షేమ శాఖ డీడీ చెన్నయ్య | ఏపీటీడీసీ ఆర్ఎం రమణ ప్రసాద్

సమాచారశాఖ జిల్లా అధికారి బాలకొండయ్య | తుడా ఈఈ రవీంద్ర | డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు

సదరన్ డిస్కం తిరుపతి ఎస్ఈ సురేంద్రనాయుడు | సర్వే ల్యాండ్స్‌రికార్డ్సు ఏడీ అరుణ్‌కుమార్ | కలెక్టరేట్ ఏవో భారతి

ప్రొటోకాల్ తహసీల్దారు కుప్పయ్య | జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ | పంచాయతీరాజ్ ఎస్ఈ రామ్మోహన్

జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు | జీఎన్ఎస్, టీజీపీ ఎస్ఈ మల్లికార్జునరెడ్డి | తిరుపతి కమిషనర్ మౌర్య

పుత్తూరు వార్తలు

విధుల్లో విశిష్ట సేవలకు పురస్కారం



ప్రతిభా అవార్డులు అందుకున్న నరసింహన్, శంకరయ్య - కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న పుత్తూరు ఎంపీఐ చంద్రశేఖర్, మున్సిపల్ మేనేజర్ మణిశంకర్

పుత్తూరు అర్బన్ జనవరి 26(ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవాన పుత్తూరుకు చెందిన పలువురు ఉత్తమ సేవా పురస్కారాలను కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. పుత్తూరు ఎంపీఐ చంద్రశేఖర్, మున్సిపల్ మేనేజర్ మణిశంకర్ పురస్కారాలు అందుకున్నవారిలో ఉన్నారు.

పుత్తూరు, (ఆంధ్రజ్యోతి): ఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోషరావు నుంచి జేఏవో నరసింహన్, తిరుపతి ఎస్ఈ సురేంద్రనాయుడు నుంచి ఏడీఈ శంకరయ్య ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



పుత్తూరు డిగ్రీ కళాశాలలో గణతంత్ర వేడుకలు - జెండా ఆవిష్కరణ అనంతరం గౌరవ వందనం చేస్తున్న పోతుగుంట విజయ్‌బాబు

పుత్తూరు, జనవరి 26(ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్య, వ్యాపార సంస్థలు గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రమౌళి ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో గౌరవ అధ్యక్షుడు గుణశేఖర్‌రెడ్డి, ప్రభుత్వ పాలిటెక్నిక్ లో ప్రిన్సిపాల్ కుమార్, రైల్వేస్టేషన్‌లో స్టేషన్ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాను ఘనంగా ఎగురవేశారు.

పుత్తూరు అర్బన్ (ఆంధ్రజ్యోతి): పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. గుడ్ షెపర్డ్ చర్చి ఆవరణలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. టీడీపీ పుత్తూరు పట్టణ అధ్యక్షుడు జీవరత్నం నాయుడు స్థానిక జడ్పీ హైస్కూలులో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం, ఆయా వార్డు సచివాలయాల్లో కౌన్సిలర్లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

వడమాలపేట (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల త్రివర్ణ పతకాన్ని అధికారులు ఎగరవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ జరీనా, ఎంపీడీవో కార్యాలయంలో శేషగిరిరావు, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ధర్మారెడ్డి, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలు ఎగురవేశారు.

హోటళ్లలో మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ

పుత్తూరు అర్బన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా మద్యం, మాంసం విక్రయాలు చేపట్టరాదని నిబంధనలు అమల్లో ఉన్నాయి. మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్ ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. అయినా ఆదివారం కొన్ని హోటళ్లలో మాంసం విక్రయాలు చేపడుతున్నట్లు సమాచారం అందడంతో మున్సిపల్ కమిషనర్ దాడులు చేశారు. మాంసం విక్రయాలు చేపట్టిన 18 హోటల్ యాజమాన్యాలకు రూ.10 వేలు జరిమానా విధించారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ మునస్వామి ఉన్నారు.

నేడు తలనీలాల వేలం

వడమాలపేట, జనవరి 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని సదాశివకోనలో మహా శివరాత్రి సందర్భంగా తలనీలాల సేకరణ కోసం ఈనెల 27వ తేది సోమవారం వడమాలపేట పట్టణంలోని వీరాంజనేయ ఆలయం వద్ద ఉదయం 11 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు ఈవో జయకృష్ణ చెప్పారు. మహాశివరాత్రి, చిత్రపౌర్ణమి సందర్భంగా భక్తులు సమర్పించే తలనీలాల పోగు చేయడం, కామాక్షి దీపాల సేకరణ కోసం నిర్వహించే వేలంలో పాల్గొనే వారు రూ.10 వేలను ధరావతుగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే తాత్కాలిక అంగళ్లు, కొబ్బరి చిప్పల సేకరణ కోసం రూ. 5వేలు ధరావతుగా చెల్లించాల్సి ఉంటుందన్నారు.

రైల్వే లైనుకు కంచె ఏర్పాటుపై రైతుల ఆందోళన

పుత్తూరు టౌన్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): చెన్నై-ముంబై రైల్వే లైను ఏర్పాటులో భాగంగా తడుకు గ్రామం వద్ద ఇరుపక్కల కంచె ఏర్పాటు చేస్తున్న రైల్వే అధికారులతో తడుకు, శిరుగురాజపాలెం రైతులు తమ పొలాలలకు దారిచూపాలంటూ ఆదివారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు తమ పొలాలకు దారి లేకుండా ఇనుప కంచె వేయడంపై రైల్వే అధికారులతో వాగ్వాదం చేశారు. అయితే రైల్వే అధికారులు తమ శాఖకు చెందిన స్థలంలో మాత్రమే కంచె ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే తమ పొలాలకు రాకపోకల సాగించడానికి దారి కల్పించాలని కోరడంతో, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

దేశాభివృద్ధికి మోదీ చేసింది శూన్యం: సీపీఎం



శ్రీకాళహస్తిలో సీపీఎం నాయకుల బైక్ ర్యాలీ

శ్రీకాళహస్తి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఏటా గణతంత్ర వేడుకలను నిర్వహించడం తప్ప దేశాభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిందేమి లేదని సీపీఎం నాయకులు అన్నారు. కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా పట్టణ వీధుల్లో సీపీఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పంటలకు మద్దతు ధర అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 1 నుంచి అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ కంపెనీల చొరబాటుకు అవకాశం ఇచ్చే డిజిటల్ అగ్రిమిషన్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. అంగేరి పుల్లయ్య, గంధం మణి, పి.గురవయ్య, రాధమ్మ, సంక్రాంతి వెంకటయ్య, వెంకటేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడు(ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన పంటకు మద్దతు ధరకు పార్లమెంట్‌లో చట్టం చేయాలని ఏపీ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి జనార్ధన్ డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు సత్యవేడులో ఆదివారం రైతుసంఘం, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, కమిటీ నాయకులు మునిశంకర్, నాగరాజు, తిరుమలరెడ్డి, మునస్వామి, కృష్ణయ్య, దినకరన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా చింత చెట్ల నరికివేత



పిచ్చాటూరు, జనవరి 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని కారూరు చెరువు కట్టపై చింత చెట్లను అనుమతులు లేకుండా కొందరు అక్రమార్కులు ఇష్టారాజ్యంగా నరికి వేస్తున్నారని సీపీఎం మండల కార్యదర్శి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. కాగా చెట్లు నరికే క్రమంలో గ్రామానికి విద్యుత్తు సరఫరా అయ్యే స్తంభాన్నీ ధ్వంసం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన ఉంది.

చిందేపల్లి సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్



ఏర్పేడు, జనవరి 26(ఆంధ్రజ్యోతి): మండంలోని చిందేపల్లి సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే సుధీర్ ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. టీడీపీ నాయకులు ధనంజయులునాయుడు, నైనారు పొన్నారావు, పార్థసారథిరెడ్డి, రాజ్‌కుమార్‌నాయుడు, చెంచయ్యనాయుడు, ట్రాన్స్‌కో ఎస్‌ఈ సురేంద్ర నాయుడు, ఈఈ వాసురెడ్డి, ఏడీఈ సుబ్రహ్మణ్యం, ఏఈ వాసుదేవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జడ్పీటీసీ సుమన్‌కుమార్ జన్మదిన వేడుకలు



నారాయణవనం, జనవరి 26(ఆంధ్రజ్యోతి): నారాయణవనం జడ్పీటీసీ సభ్యుడు, జడ్పీ ఫైనాన్స్ మెంబర్ సుమన్‌కుమార్ జన్మదిన వేడుకలను ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం స్థానిక దుండి వినాయకస్వామి ఆలయంలో టీడీపీ నాయకులు ఆయన పేరు ప్రత్యేక పూజలు చేశారు. భాస్కరన్, గోవిందస్వామి, ఊరప్ప, సుధాబాబు, మురుగేషణ్, రమేష్‌బాబు, మాణిక్యం రెడ్డి, ముకేష్, నాగయ్య, రమేష్ హరిబాబు, శివలింగం, మోహన్, బాలాజీ, గోపీ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు
సూళ్లూరుపేట/వెంకటగిరి

రెపరెపలాడిన మువ్వన్నెలు



తహసీల్దార్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న అధికారులు

చిట్టమూరు, జనవరి26(ఆంధ్రజ్యోతి) : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం చిట్టమూరు మండలంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో మనోహర్ గౌడ్, ఎస్ఐ చిన్న బలరామయ్య, పంచాయతీ కార్యదర్శులు వారివారి కార్యాలయాల వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డీటీ నిరంజన్ కుమార్, జెడ్పీటీసీ సభ్యులు వెంకటయ్య, ఎంఈవో బీవీ.కృష్ణయ్య, ఎంపీటీసీ సభ్యులు పకీరయ్య పాల్గొన్నారు.

రాజ్యాంగంతో సుపరిపాలన



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కమిషనర్ ఫజులుల్లా, చైర్ పర్సన్ దీపిక

నాయుడుపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచంలో అతి పెద్ద రాజ్యాంగ అంశాలతో అన్నివర్గాల వారికి సమన్యాయంతో సమర్థవంతమైన సుపరిపాలన అందిస్తున్న ఘనత భారతదేశానికే దక్కుతుందని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా అన్నారు. నాయుడుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో ఆదివారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దారు రాజేంద్ర, సీఐ బాబి, ఎంపీడీవో సురేష్‌బాబు, ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి జెండాను ఎగురవేశారు.

మురిసిన మువ్వన్నెల జెండా

సూళ్లూరుపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేటలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం వాడవాడలా త్రివర్ణపతాకం సగర్వంగా రెపరెపలాడింది. ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఆర్డీవో ఈ.కిరణ్మయి జెండా ఎగురువేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ విచ్చేసి విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. జూనియర్ సివిల్ జడ్జికోర్టులో అదనపు న్యాయమూర్తి ఎస్.అనూష, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరసింహరావు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ చిన్నయ్య, పోలీస్ స్టేషన్‌లో సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ బ్రహ్మనాయుడు, ఎంపీడీవో ప్రమీలారాణి జెండాను ఎగురవేశారు..

వాకాడు: తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రామయ్య, డీటీ సందీప్, ఆర్ఐ అఖిల్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో అన్నపూర్ణరావు, ఏవో శ్రీనివాసులు, ఈవోపీఆర్‌డీ ఉమామహేశ్వర్‌రావులు, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ ప్రసాద్, సిబ్బంది రమణయ్య, ఎస్ఎఎల్‌సీ పాఠశాలలో హెచ్‌ఎం ప్రవీణ్‌కుమార్, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రామాంజనేయులు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నాగబాబు, జెండాను ఆవిష్కరించారు.

మహనీయుల అడుగుజాడల్లో నడుద్దాం



జాతీయపతాకానికి గౌరవవందనం చేస్తున్న సబ్‌కలెక్టర్ రాఘవేంద్రమీనా, ఎమ్మెల్యే సునీల్‌కుమార్, డీఎస్పీ గీతాకుమారి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జడ్జి షమ్మీపర్వీన్‌సుల్తానాబేగం

గూడూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మహనీయులు అడుగుజాడల్లో నడుద్దామని సబ్‌కలెక్టర్ రాఘవేంద్రమీనా అన్నారు. ఆదివారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ఆవరణలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సబ్‌కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ గూడూరు డివిజన్ ప్రగతి పథంలో పయనిస్తోందన్నారు. మనదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనుభావుల ఆశయాలకు అనుగుణంగా యువత దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ రాజ్యాం గాన్ని రచించి సమాజంలో సమానత్వాన్ని చాటిన అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాల న్నారు. డీఎస్పీ గీతాకుమారి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాను భావులను యువత ఆదర్శంగా తీసుకోవాల న్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డివిజన్ పరిధిలోని పలు శాఖల అధికారులకు, సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థలకు ఉత్తమ సేవా అవార్డులను అందజేశారు. విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవో సనత్‌కుమార్, ఎంఈవో కాంచన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ● స్థానిక కోర్టు ఆవరణంలో ఏడవ అదనపు జిల్లా జడ్జి షమ్మీపర్వీన్‌సుల్తానాబేగం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాస్కరరావు, వసంతకుమార్, అరవ పార్వతయ్య, మధు, ప్రసాద్, కోటి, న్యాయవాదులు పాల్గొన్నారు. ● స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో మెహబూబ్‌బాషా, మోహన్, భాస్కరరావు, పురుషోత్తమరావులు జాతీయజెండాను ఆవిష్కరించారు. ● దర్గా ఆవరణంలో దర్గా కమిటీ ఆధ్వర్యంలో రియాజ్ అహ్మద్, మగ్దూం, అబ్దుల్‌రహీం తదితరులు జాతీయజెండాను ఆవిష్కరించారు. ● పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



కార్యక్రమంలో పేర్నాటి వెంకటేశ్వర్లు, మునగాల కృష్ణారావు, ప్రమీల, హెచ్ సుబ్రహ్మణ్యం, బట్టా సుబ్రహ్మణ్యం, రజనీ, వరకుమార్ ఉన్నారు.

నాయుడుపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : నాయుడుపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న 45 మంది పారిశుధ్య కార్మికులకు స్నేహ డెవలప్‌మెంట్ రూరల్ పీపుల్స్ సొసైటీ ప్రతినిధి బాలభాస్కర్ దుస్తులను, దుప్పట్లను అందజేశారు. ఆదివారం ప్రభుత్వ ఉద్యోగుల విశ్రాంతి భవనంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు క్విజ్, ఆటలపోటీలు నిర్వహించి బహు మతులను అందజేశారు. ఈ

బాలకృష్ణకు పద్మభూషణ్ రావడం ఆనందదాయకం



కేక్ కట్‌చేస్తున్న కృష్ణారెడ్డి, ప్రకాష్‌నాయుడు, సుబ్రహ్మణ్యం తదితరులు

నాయుడుపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు రావడంతో ఆయనకు సముచిత స్థానం లభించినట్లయిందని ఎన్‌బీకే ఫ్యాన్ డివిజన్ అధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి అన్నారు. నాయుడుపేటలోని టీడీపీ కార్యాలయం వద్ద ఆదివారం బాణసంచా పేల్చారు. కేక్‌కట్‌చేసి అభిమానులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ బాలకృష్ణ బసవతారకం ఆస్పత్రి చైర్మన్‌గా ప్రజలకు ఎనలేని సేవలందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రకాష్‌నాయుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ అత్తికాయల సుబ్రహ్మణ్యం, బంగారుబాబు, సులేమాన్, సిరాజ్, చరణ్, రహమాన్, ఖలీల్, లక్ష్మయ్య, కిషోర్ పాల్గొన్నారు.

పీఆర్‌క్లబ్ సేవలు అభినందనీయం: పాశం



ప్రతిభా పురస్కారం అందజేస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

గూడూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పెల్లేటి రామిరెడ్డిక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయ మని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక ముత్యాలపేటలోని పీఆర్‌క్లబ్ 130వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రతి ఏడాదీ క్రీడాపోటీలను నిర్వహించడం, పేదలకు ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించడం వంటి సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ పీఆర్‌క్లబ్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు. అనంతరం పలు క్రీడాపోటీల్లో గెలుపొందిన క్లబ్ సభ్యులకు బహుమతులను, విద్యార్థులకు ఉపకారవేతనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, కోశాధికారి పేటేటి శ్రీనివాస రావు, శ్రీకంటి రామమోహన్‌రావు, కోడూరు మీరారెడ్డి, చదలవాడ హరిప్రసాద్, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, పులిమి శ్రీనివాసులు, క్లబ్ కమిటీ సభ్యులు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆహారపొట్లాల పంపిణీ

నాయుడుపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : తడ మండలంలోని తడకండ్రిగకు చెందిన శ్రీకృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నెల్లూరు నాగరాజు ఆదివారం పేదలకు ఆహారపొట్లాలను అందజేశారు. పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్టాండ్, ముఖ్య కూడలి ప్రాంతాలు, ఆలయాల వద్ద ఉన్న పేదలకు ఆహారపొట్లాలను, నీళ్లబాటిళ్లను అందజేశారు. తడకు చెందిన కాపులూరు కృష్ణ-సాయిలక్ష్మీప్రియ సహకారంతో అందజేశారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

తడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : గణతంత్ర వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. తహసీల్దారు శరత్‌బాబు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కొలవి రఘురెడ్డి, ఎంపీడీవో విజయకుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కొండపనాయుడు, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో మల్లికార్జున్‌రావులు జాతీయ జెండాలను ఎగురవేశారు. అక్కంపేట వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు తేజారెడ్డి జెండాను ఆవిష్కరించారు.

విద్యా సామగ్రి పంపిణీ

పెళ్లకూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పునబాక గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అవసరమైన విద్యాసామగ్రిని అందించారు. ఆదివారం టీడీపీ, జనసేన పార్టీకి చెందిన యువత తాళ్ల రెడ్డిశ్రీనివాస్, సుమన్‌రెడ్డి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ లేబూరు మునిచంద్రయ్య, పుస్తకాలు, పెన్నులు, పెన్సిలు, ప్యాడ్‌లు, గ్రాండ్ డిక్షనరీ అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేలూరు హరినాయుడు, తాళ్ల యుగంధర్‌గౌడ్, పునబాక పోలయ్య, బెన్నీ, కుమార్‌గాంధీ, కొండయ్య పాల్గొన్నారు.

చెట్ల నరికివేత

కోట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : కోట మండలం వెంకన్నపాళెం పంచాయతీలోని వీరా రెడ్డిసత్రం వద్ద ఆదివారం నీడనిచ్చే ఒక వటవృక్షాన్ని ఆదివారం నేలకూల్చారు. కోట, వాకాడు మార్గంలో ఆర్‌అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఈ రావిచెట్లు 20 ఏళ్ల నుంచి ఉన్నాయి. ఇటీవల కొంతమంది వ్యాపారులు వీటిని నరికేస్తున్నారు. అధికారులు స్పందించి చెట్లను రక్షించాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం



నాయుడుపేటలో జెండాకు వందనం చేస్తున్న జడ్జి అనూష, దొరవారిసత్రంలో ఎస్ఐ అజయ్‌కుమార్, సిబ్బంది



పెళ్లకూరులో స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలోని విద్యార్థులు

పెళ్లకూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ ద్వారకానాథ్‌రెడ్డి, ఎస్ఐ నాగరాజు, ఎంఈవో శంకరయ్య తదితరులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పాలచ్చూరు జిల్లా ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దల నరేంద్రరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ యువరాజు, ప్రధానోపాధ్యాయులు ముత్తు, రవి, పంచాయతీ కార్యదర్శి సమ్మన శ్రీహరి, నాయకులు అక్కరపల్లి గోపాల్‌రెడ్డి, మాధవరెడ్డి, కాటంరెడ్డి మల్లికార్జునరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు కలిచేటి నరసింహులు, గోగుతోటి మురళి, పెంచలయ్య పాల్గొన్నారు.

దొరవారిసత్రం: తహసీల్దారు, ఎంపీడీవో, ఎంఈవో కార్యాలయాల్లో త్రివర్ణ పతాకం ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అజయ్‌కుమార్ సిబ్బందితో కలసి జెండా వందనం చేశారు. స్థానిక బీసీ గురుకులంలో ప్రిన్సిపాల్ తిరుపతయ్య జెండాను ఎగురవేశారు. నేలపట్టు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో ఎఫ్ఆర్‌వో సౌజన్య జెండాను ఆవిష్కరణ చేశారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, సచివాలయాల్లో గణతంత్ర వేడుకలను నిర్వహించారు.

నాయుడుపేట టౌన్: నాయుడుపేటలో గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఇన్‌చార్జి న్యాయమూర్తి అనూష జెండాను ఆవిష్కరించారు. డీఎస్పీ కార్యాలయంలో అర్బన్ సీఐ బాబి జాతీయ జెండాను ఎగురవేశారు. న్యాయవాదులు పార్థసారధిరెడ్డి, సోమశేఖర్, పసల గంగాప్రసాద్, చెంచుకృష్ణయ్య, కిషోర్, దశయ్య, చెంగయ్య, రఫీ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవకులకు అవార్డుల ప్రదానం

ఓజిలి/ నాయుడుపేట/ తడ/ పెళ్లకూరు/ సూళ్లూరుపేట జనవరి 26(ఆంధ్రజ్యోతి) : ఉత్తమసేవలు అందించిన అధికారులకు, పలువురు ఉద్యోగులకు అవార్డులు ప్రశంసా పత్రాలు అందించారు. తిరుపతిలో ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ వెంకటేశ్వర్ వారికి అవార్డులు అందించారు. ఓజిలి వెలుగు ఏపీఎం పద్మలను ఉత్తసేవా అవార్డులను అందుకున్నారు. అలాగే నాయుడుపేట సర్వేయర్ చరణ్, నాయుడుపేట పోలీస్ స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ కొండూరు రామమోహన్‌రాజులు ఉత్తమసేవా పురస్కారాలను అందుకున్నారు. అలాగే తడ ఎంపీడీవో విజయకుమార్, ఎంఈవో మల్లికార్జున్ రావు, కలెక్టర్ వెంకటేశ్వర్ నుంచి ప్రసంశాపత్రాలను అందుకున్నారు. అదేవిధంగా పెళ్లకూరు ఎంపీడీవో ప్రమీలారాణి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. అలాగే వీరితో పాటు పలువురు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. వారిని పలువురు అభినందించారు.



కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ, తహశీల్దార్ నరసింహారావు, పాములమిట్ట పాఠశాల హెచ్‌ఎం ఉస్మాన్‌బాషా, నాయుడు పేట తహసీల్దారు రాజేంద్ర, డీటీ గోపీనాథ్‌రెడ్డి, ఓజిలి ఎస్ఐ స్వప్న, కోట తహసీల్దారు కటారి జయజయరావు



కలెక్టర్ వెంకటేశ్వర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న సూళ్లూరుపేట పారిశుధ్య కార్మికులు కార్మికురాలు కె.నాగమ్మ, వీఏఏ తుమ్మా ఈశ్వర్, ఎంఈవో శ్రీనివాసుల రెడ్డి, గృహ నిర్మాణశాఖ ఏఈ సత్యనారాయణ ఎంఈవో శ్రీనివాసుల రెడ్డి, ఎస్ఐ బ్రహ్మనాయుడు

మువ్వన్నెల జెండా రెపరెపలు

ఘనంగా గణతంత్ర దినోత్సవం ● అలరించిన విద్యార్థుల వేషధారణలు, ర్యాలీలు






ముక్కంటి ఆలయ పరిపాలన భవనం, శ్రీకాళహస్తి తహసీల్దార్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు - జెండా వందనం చేస్తున్న న్యాయమూర్తి శ్రీనివాస్‌నాయక్ - కేవీబీపురంలో జెండా ర్యాలీ

శ్రీకాళహస్తి, జనవరి 26(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్ర శ్రీకాళహస్తి పట్టణంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పట్టణంలో 76వ గణతంత్ర దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్క రిం చుకుని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఆర్డీవో కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సుధీర్ జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు. న్యాయస్థాన భవనంలో 12వజిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్‌నాయక్ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. న్యాయమూర్తులు బేబీరాణి, కృష్ణప్రియ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో, సబ్‌రిజిస్ట్రార్, సబ్ జైలులో గణతంత్ర వేడుకలను నిర్వహించారు. పురపాలకసంఘం కార్యాలయ ప్రాంగణంలో కమిషనర్ గిరికుమార్, అగ్నిమాపకశాఖ కార్యాలయంలో సిబ్బంది, శ్రీకాళహస్తి 1వ పట్టణ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది, సబ్‌జైల్‌లో అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన భవనంలో ఈవో బాపిరెడ్డి జెండాను ఆవిష్కరించారు. స్కిమ్స్ బి - స్కూల్, స్కిమ్స్ డీఎడ్ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ మిద్దెల హరి జాతీయ జెండా ఆవిష్కరించారు.

ఏర్పేడు (ఆంధ్రజ్యోతి): తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు భార్గవి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సౌభాగ్యమ్మ పోలీస్ స్టేషన్‌లో సీఐ జయచంద్ర జెండా వందనం చేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలోక్ల జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు.

ఐఐటీలో జెండా వందనం

తిరుపతి ఐఐటీ ప్రాంగణంలో ఆదివారం గణతంత్ర దినోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఐఐటీ డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ జెండా ఎగురవేసి వందనం చేశారు.

కేవీబీపురం (ఆంధ్రజ్యోతి): ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మునిలక్ష్మి, ఎంపీడీవో రాధారాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు మునిరత్నంరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నరేష్, ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు కుమార్, వాణి, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి, జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, వీరితో పాటు ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు.

వరదయ్యపాళెం (ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద అధికారులు, హెచ్‌ఎంలు జాతీయ జెండా ఆవిష్కరించారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రాజశేఖర్, ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీడీవో ప్రసాద్ జెండా ఆవిష్కరించారు.

బుచ్చినాయుడుకండ్రిగ (ఆంధ్రజ్యోతి): మండలంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుబ్రమణ్యం, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో త్రివిక్రమరావు, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ విశ్వనాథనాయుడు, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవోలు రవీంద్రనాథ్, మునిసుబ్రమణ్యం, సహా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జెండా ఆవిష్కరణలు జరిగాయి. బీఎన్‌కండ్రిగ విద్యార్థులు చేపట్టిన జాతీయ జెండా వందన ప్రదర్శన ఆకట్టుకుంది.

పిచ్చాటూరు (ఆంధ్రజ్యోతి): మండలంలో రిపబ్లిక్ డేను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్‌బాబు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఆయా కార్యాలయాల్లో వాటికి సంబంధించిన ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సర్పంచ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో విద్యార్థులు నిర్వహించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

సత్యవేడు(ఆంధ్రజ్యోతి): ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో ఎంపీపీడీవో చంద్రశేఖర్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతిమ సుశీల్‌కుమార్, ఎంఈవోలు రవి, ఉష ఏపీవో లోకమ్మ, హౌసింగ్ ఏఈ భాను ప్రకాష్, కోఆప్షన్ మెంబర్ మస్తానమ్మ, సిబ్బంది పాల్గొన్నారు. జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో ఇన్‌చార్జి న్యాయమూర్తి గోపాలకృష్ణ జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ టీవీ సుబ్రమణ్యం, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ మురళి, సబ్‌జైల్‌లో సూపరింటెండెంట్ ఆర్‌కే నాయక్ తదితరులు జెండా ఆవిష్కరించారు.

● శ్రీసిటీ బిజినెస్ సెంటర్ ప్రాంగణం వద్ద జరిగిన కార్యక్రమంలో శ్రీసిటీ డీఎస్పీ పైడేశ్వరరావు జాతీయ పతాకం ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. ● శ్రీసిటీ పరిసరాల్లోని సెజ్ డెవలప్‌మెంట్ కమిషనర్ కార్యాలయం, క్రియా యూనివర్శిటీ, ట్రిపుల్ ఐటీ, చిన్మయ విద్యాలయ, ప్రభుత్వ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

నాగలాపురం (ఆంధ్రజ్యోతి): తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హనుమాన్ నాయక్, పంచాయతీ కార్యాలయంలో ఈవో రమేష్‌చంద్ర, సర్పంచ్ సుధ, కో ఆప్షన్ మెంబర్ చిన్నదురై సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సునీల్, ఎమ్మార్సీ కార్యాలంలో ఎంఈవో బాబయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేసి, వందనం చేశారు.

నారాయణవనం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకే ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రాథమిక వైద్య కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు.




ఆర్డీవో కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్, ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి - రూరల్ పోలీస్‌స్టేషన్‌లో జెండా వందనం చేస్తున్న సీఐ రవినాయక్




జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ మునిలక్ష్మి - నారాయణవనం తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ జయరాములు



ఐఐటీలో జెండా వందనం చేస్తున్న డైరెక్టర్ సత్యనారాయణ






విద్యార్థులకు చాక్లెట్లు పంచిపెడుతున్న తహసీల్దార్ రాజశేఖర్ - బీఎన్‌కండ్రిగ తహసీల్దార్ కార్యాలయం దగ్గర జెండా ఆవిష్కరణ - పిచ్చాటూరు బస్టాండ్ ఆవరణలో రిపబ్లిక్ డే వేడుకులు - మునగలపాళెంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ మంజుభార్గవి



జెండా ఆవిష్కరణలో ఎయిర్‌పోర్టు డైరెక్టర్ శ్రీనివాస్



ఎయిర్‌పోర్టులో సీఐఎస్ఎఫ్ కవాతు





అమరరాజా విద్యాలయంలో బహుమతులు ప్రదానం చేస్తున్న అమర ఆస్పత్రి ఎండీ జి.రమాదేవి - నాగలాపురంలో జెండా వందనం చేస్తున్న ఈవో, సర్పంచ్ సిబ్బంది - శ్రీసిటీలో కవాతు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది

రేణిగుంట(ఆంధ్రజ్యోతి): పిల్లల్లో చిన్నతనం నుంచే దేశభక్తిని పెంపొందించాలని తిరుపతి ఎయిర్‌పోర్టు డైరెక్టర్ శ్రీనివాస్ మనే అన్నారు. విమానాశ్రయంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు దేశభక్తి పట్ల మక్కువ పెంచాలన్నారు. అనంతరం క్రీడాపోటీలలో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. అంతకుముందు సీఐఎస్ఎఫ్ బలగాలు ముష్కరులు దాడిపై మాక్ డ్రిల్ నిర్వహించాయి. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కరకంబాడి రాస్ కార్యాలయంలో, అమరరాజా విద్యాల యంలో గణతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు.

ఉత్తమ సేవలకు ప్రశంసలు





కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న శ్రీకాళహస్తి డివిజన్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంతి, శ్రీకాళహస్తి ఎంపీడీవో పటాన్ రఫీ, చిరంజీవిరెడ్డి






అవార్డును అందుకుంటున్న హెల్త్ సూపర్‌వైజర్ శాంతి, ఎంపీడీవో మహమ్మద్ రఫీ, ఎస్ఐ విశ్వనాథనాయుడు, తహసీల్దారు మునిరత్నంరెడ్డి

జిల్లా పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు అధికారి నరసింహులు నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న అంబేడ్కర్ స్టార్ కృష్ణ






అవార్డు అందుకుంటున్న ఏర్పేడు సీఐ జయచంద్ర - పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజు - పీహెచ్‌సీ ఆరోగ్య పర్యవేక్షకుడు సుబ్రహ్మణ్యం

శ్రీకాళహస్తి, జనవరి 26(ఆంధ్రజ్యోతి): పలు ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ ఉత్తమ సేవ లందించిన వారు ప్రశంసాపత్రాలు అందు కున్నారు. జిల్లాకేంద్రంలో కలెక్టర్ వెంకటేశ్వర్ నుంచి తంగేళ్లపాళెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముఖ్య కార్యనిర్వహణాధికారి చిరంజీవిరెడ్డి, శ్రీకాళహస్తి ఎంపీడీవో పటాన్ రఫీ, శ్రీకాళహస్తి డివిజన్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంతి ప్రశంసాపత్రం స్వీకరించారు. శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు ఎమ్మెల్యే సుధీర్, ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి అందజేశారు.

కేవీబీపురం, (ఆంధ్రజ్యోతి): కేవీబీపురం తహసీల్దారు మునిరత్నంరెడ్డి సేవలను గుర్తించి 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ప్రశంసాపత్రం అందుకున్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ (ఆంధ్రజ్యోతి): ఉత్తమ ఎస్ఐగా విశ్వనాథ నాయుడు తిరుపతిలో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు చేతులు మీదగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఎస్ఐ ఇప్పటికి 21సార్లు ప్రసాంశ పత్రాలు అందుకున్నారు.

పిచ్చాటూరు(ఆంధ్రజ్యోతి): మండలం నుంచి ముగ్గురికి అవార్డులు వరించాయి. ఎంపీడీవో మహ్మద్‌రఫీ, ప్రాథమిక ఆరోగ్య క్రేందం సూపర్‌వైజర్ శాంతి, ఉత్తమ జీవిత బీమా ఏజెంట్‌గా త్యాగరాజు అవార్డులు అందుకున్నారు.

రేణిగుంట(ఆంధ్రజ్యోతి): మండల అగ్రికల్చర్ ఆఫీసర్ సునీల్‌కుమార్ రెడ్డి, ఏపీవో జ్యోతి, ఎస్ఐ అరుణ్‌కుమార్, కానిస్టేబుల్ ముని, స్టేషన్ వెయిటర్ ముని ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

ఏర్పేడు(ఆంధ్రజ్యోతి): ఉత్తమ సేవలు అందించిన సీఐ జయచంద్రకు, మంగళం ఆర్టీసీ డిపోలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అంబేడ్కర్ స్టార్ కృష్ణ విశిష్ట సేవలందించినందుకు ఉత్తమ సేవా పురస్కారాల్ని అందుకున్నారు. అలాగే ఏర్పేడు పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివరాజు, పాపానాయుడుపేటలో ఆరోగ్య పర్యవేక్షకుడు సుబ్రహ్మణ్యం కూడా కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

నారాయణవనం (ఆంధ్రజ్యోతి): మండలంలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన తహసీల్దార్ జయరాములు, ఎస్ఐ రాజశేఖర్ తిరుపతిలో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారాన్ని అందుకున్నారు.

వరదయ్యపాళెం(ఆంధ్రజ్యోతి): ఉత్తమ సేవలు అందించిన తహసీల్దారు రాజశేఖర్, ఆర్ఐ శివకుమార్, కాంబాకం అటవీ విభాగాధికారి దేవరాజులు కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు.

నాగలాపురం (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ఉద్యోగ నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పలువురు జిల్లా అధికారుల నుంచి ప్రశంశా పత్రాలను అందుకున్నారు. నాగలాపురం పోలీస్ స్టేషనన్ హెడ్ కానిస్టేబుల్ ఇమ్మానివేల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు చేతుల మీదుగా ఉత్తమ ప్రశంశాపత్రం అందుకున్నారు.

సత్యవేడు (ఆంధ్రజ్యోతి): సత్యవేడు మండలం చెరివి సెక్షన్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అసిస్టెంట్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్న శ్రీనివాసులు సంబంధిత అధికారుల నుంచి ఉత్తమ ప్రశంశా పత్రాన్ని అందుకున్నారు.




కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న నారాయణవనం ఎస్ఐ రాజశేఖర్, తహసీల్దార్ జయరాములు



కలెక్టర్ నుంచి పురస్కారం అందుకుంటున్న వదరయ్యపాళెం తహసీల్దారు రాజశేఖర్, ఆర్ఐ శివకుమార్ , కాంబాకం అటవీ విభాగాధికారి దేవరాజులు



ఆర్డీవో కార్యాలయ అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్, ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి

